# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 08, జూన్ 2025 16 పేజీలు




**ఖమ్మం కల్చరల్ ప్రభాతవార్త :** రోహిణి కార్తె భానుడి ప్రతాపానికి ఉక్కిరి బిక్కిరైన ప్రజలు మృగశిర కార్తెలో ముంగిళ్లు చల్లబడటంతో ఉపశమ నం పొందుతారు. ఆదివారం నుంచి మృగశిర కార్తె ప్రారంభమవుతుంది. సూర్యుడు ఒక్కొక్క నక్షత్రంలో 14 రోజుల పా టు ఉంటాడు. సూర్యుడు ఏ నక్షత్రానికి సమీపం లో ఉంటే ఆ కాలానికి (కార్తె) ఆ నక్షత్రం పేరు పెడు తారు. సౌరమానం ప్రకారం లెక్కించబడటంతో ఈ కార్తెలు ఆంగ్ల (గ్రెగొరియన్) క్యాలెండర్ ప్రకారం దాదాపు ప్రతి సంవత్సరం ఒకే తేదిల్లో వస్తాయి.

# నేటి నుంచి.. మృగశిర కార్తె

అశ్వినితో ప్రారంభమై రేవతితో ముగిసే కార్తెలు 27 నక్షత్రాల పేర్లతో ఇరవైఏడు ఉంటాయి. మృగశిర కార్తె ప్రవేశాన్ని వర్షారంభానికి సూచనగా భావిస్తారు. రోహిణికార్తెలో రోళ్ళు పగేలే ఎండగా సతమతమైన జీవకోటికి ఈ కార్తెలో రాళ్ళు సహితం మెత్తబడతాయని ప్రజల నమ్మకం. ఈ కార్తెలో వచ్చే నైరుతి రుతుపవనాలతో వాతావరణం చల్లబడి ఉపశమనం కలుగుతుంది. మృగశిర కార్తెను రైతులు ఏరువాక సాగే కాలమని అంటారు. ఏరువాక అంటే నాగటిచాలు అని అర్థం. ఈ కాలంలో తొలకరి జల్లులు పడగానే పోలాలన్ని దున్ని పంటలు వేయడం మొదలు పెడతారు. మృగశిర కార్తె మొదటిరోజుని ప్రజలు వివిధ ప్రాంతాల్లో మృగశిర, మృగం, మెరుగు, మీర్గం పేర్లతో పండుగల జరుపుకుంటారు.

- సాగనున్న ఏరువాక
- ఆనందంలో రైతులు
- మృగశిర కార్తె నాడు చేపలకు భలే గిరాకీ
- చల్లబడ్డ వాతావరణం
- ఉపశమనం పొందుతున్న ప్రజలు



2 లో..



మహిళా ఎస్సై పై దాడి చేస్తున్న దృశ్యం



నిందితులు

# మహిళా ఎస్సైపై కాంగ్రెస్ నేత దౌర్జన్యం

## ఏడుగురు అరెస్టు, రిమాండ్

**సత్తుపల్లి జూన్ 7 ప్రభాతవార్త**

సత్తుపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని కల్లూరు ఎస్సై హరితపై తల్లాడ కుచెందిన కాంగ్రెస్ నేత ఓ హోటల్ వద్ద శాంతిభద్రతలు పర్యవేక్షించేందుకు వెళ్లిన ఎస్సై పై దౌర్జన్యం చేసి దురుసుగా ప్రవర్తించిన సంఘటన జిల్లాలోని సంచలనం కలిగించింది. విధి నిర్వహణలో వున్న కల్లూరు పోలీస్ స్టేషన్ మహిళ ఎస్సై హరితతో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురిని



2వ పేజీలో...






ఘనంగా బక్రీద్ పండుగ ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు

6వ పేజీలో...

నేడు మధిరకు రానున్న డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క

7వ పేజీలో...




## నేటి నుంచి మృగశిర కార్తె

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ రోజు ప్రజలు బెల్లంలో ఇంగువను కలిపి తింటారు. ఇంగువ శరీరంలో వేడిని అధికం చేసి వర్షాకాలంలో సోకే జలుబు, ఇతర వ్యాధులను నియంత్రిస్తుందని భావిస్తారు. మృగశిర కార్తె ప్రారంభం రోజు చేపలు, ఇతర మాంసాహారం తింటే వ్యాధులు దూరమవుతాయని ప్రజల నమ్మకం. ఉబ్బసం (అస్తమా) రోగులకు యేటా మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో బత్తిని సోదరులు చేపమందు ప్రసాదాన్ని పంపిణీ చేస్తారు. మృగశిర నక్షత్రం దేవగణానికి చెందినది. దీనికి అధిపతి కుజుడు. ఈ నక్షత్రంలో జన్మించిన వారు మంచి అదృష్టం కలిగి ఉంటారని భావిస్తారు. పూర్వం వైశంపాయుడు మృగశిరకార్తె రోజునే ఆయన శిష్యుడైన యాజ్ఞవల్క్యునికి తైత్తిరియోపనిషత్తు బోధించాడని అంటారు. ఈ ఉపనిషత్తు వర్గాధిపతియైన వరుణి దేవుని ప్రార్థనతోనే ప్రారంభమవుతుంది. అటు పరమాత్మకు ఇటు లౌకిక వ్యవహారాలకు మధ్య మృగశిర కార్తెను సంధానకర్తగా భావిస్తారు. తొలకరి జల్లుల సమయంలో భూమిపై నుంచి వచ్చే మట్టి వాసన జీవరాశులన్నింటికి ఆనందం కలిగిస్తుంది. ఈ సమయంలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉండి మానవునిలో ఓజస్సు, తేజస్సు మృగశిరకార్తె అనంతరం అధికమవుతాయని జీవకుడనే పూర్వకాలం నాటి వైద్యుడు గ్రంథస్తంచేశాడు.

## మహిళ ఎస్సైపై కాంగ్రెస్ నేత దౌర్జన్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం పత్రిక లకు విడుదల చేశారు. కేసు నమోదు చేసినవివరాలను కల్లూరు ఏసిపి ఏ రఘు శనివారం మీడియా ప్రతినిధులకు వివరించారు. తల్లాడ గ్రామానికి చెందిన రాయల రామారావు తో పాటు కొంతమంది యువకులు శుక్రవారం సాయంత్రం మద్యం మత్తులో కల్లూరు పట్టణం ఎన్నెస్పీ క్రాస్ రోడ్డులోని చౌదరి హోటల్ వద్దకు వచ్చి గొడవ చేస్తున్నారని హోటల్ యజమాని అయిన మాగంటి బోసుబాబు కల్లూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయటం జరిగింది. క్రైమ్ నెంబరు 102/2025 U/s 329(4), 296(), 79, 189 (2) రెడ్డి విత్ 190 బి ఎన్ ఎస్ కేసు నమోదు చేసి, అట్టి కేసు విచారణ నిమిత్తం ఘటన ప్రాంతానికి ఎస్సై వెళ్తున్న విషయాన్ని తెలుసుకున్న రాయల రామారావు, తన అనుచరులతో మరల హోటల్ వద్దకు వచ్చి సాక్ష్యాలుగా ఉన్న హోటల్ సిబ్బందిని యజమానిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినట్లయితే ఇబ్బందులకు గురి చేస్తానని హోటల్ నడవనివ్వనని హోటల్ ముందు కుర్చీ వేసుకుని కూర్చుని న్యూసెన్స్ చేస్తున్నాడనే సమాచారంతో ఎస్సై తన పోలీస్ సిబ్బందితో హోటల్ వద్దకు వెళ్ళగా ఎస్సై ఎదురుగానే రాయల రామారావు !!రాము తో పాటు అతని అనుచరులు మద్యం మత్తులో గొడవ చేస్తున్నారని, వారిని అక్కడి నుండి పంపించి కేసు విచారణ చేయాలనే ఉద్దేశ్యంతో ఎస్సై వారిని పంపించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో రాయల రామారావు !! రాము మరియు అతని అనుచరులు డ్యూటీలో ఉన్న మహిళా అధికారి హరితవిధులకు ఆటంకపరుస్తూ దౌర్జన్యంగా దాడి చేసి బెదిరింపులకు దిగారని తెలిపారు. ఈ నేపథ్యంలో కల్లూరు ఎస్సై ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 103/2025 యు1 ఎస్ 74, 189, 191 (2), 195, 132, 351(2) 2/2 190 బి ఎన్ ఎస్ . సెక్షన్ 7 (1) మరో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మొత్తం పదిమందిపై కేసు నమోదు కాగా ప్రధాన నిందుతుడు రాయల రామారావు తో పాటు మొత్తం ఏడుగురిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గతంలో రాయాల రామారావు పై తల్లాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని తెలిపారు. కల్లూరు ఏసిపి ఏ రఘు రూరల్ సీఐ ముత్త లింగం పర్యవేక్షణలో ఎస్సై హరిత ఫిర్యాదు మేరకు పెనుబల్లి ఎస్ఐ వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విషాదం నింపిన ఈత సరదా..

**-మేడిగడ్డ బ్యారేజ్‌లో ఆరుగురు యువకుల గల్లంతు**

**-బ్యారేజ్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు**

**-అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు**

**-తీవ్ర విషాధం నెలకొన్న యువకుల గ్రామాలు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్‌లో శనివారం సరదాగా ఈత కోసం ఏడుగురు యువకులు దిగారు. ఈక్రమంలో ఈత చేస్తున్న క్రమంలో వరద ఉధృతికి ఆరుగురు యువకులు గల్లంతయ్యారు. ఏడుగురిలో ఒకరు సేఫ్ అయ్యారు. ఈసంఘటనతో అంబట్‌పల్లి గ్రామం విషాధంలో నెలకొంది. గల్లంతైన యువకులందరికీ దాదాపుగా 18సంవత్సరాలు ఉన్నట్లు సమాచారం. గల్లంతైన వారిలో నలుగురు యువకులు మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన వారు కాగా మరో ఇద్దరు యువకులు మహముత్తారం మండలం కొర్లకుంట, స్థంభంపల్లి(పిపి) గ్రామాలకు చెందిన వారుగా గుర్తించారు. గల్లంతైన వారిలో అంబట్‌పల్లి గ్రామానికి చెందిన మధుసూదన్, శివ మణి(నాని), రక్షిత్, సాగర్, మహముత్తారం మండలం స్థంభంపల్లి(పిపి) గ్రామానికి చెందిన పసుల రాహుల్, కొర్లకుంట గ్రామానికి చెందిన బొల్లెడ్ల పండుగా గుర్తించారు. గల్లంతైన యువకులంతా ఒకే సామాజిక వర్గానికి చెందిన కుటుంబ సభ్యులు, బంధు వులుగా గుర్తించారు. కాగా వీరంతా గ్రామంలోని బంధువుల వివాహానికి హజరైనట్లుగా తెలుస్తోంది. వివాహం, విందు జరిగిన మరుసటి రోజు కార్యక్రమానికి హజరైన యువకులంతా ఓ ఆటోలో మేడిగడ్డ బ్యారేజ్ వద్ద ఈతకోసం సరదాకు వచ్చి ఈత చేస్తున్న క్రమంలో వరద ప్రవాహానికి ఒకోక్కరుగా గల్లంతైనట్లుగా తెలిపారు. ఇద్దరు యువకులు సహాయం చేస్తున్న క్రమంలో వారు కూడా వరద ఉధృతికి గల్లంతైనట్లుగా తెలుస్తోంది. కాగా విషయం తెలుసుకున్న యువకుల కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. సమాచారం అందుకున్న వెంటనే జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే,కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ రాంచందర్ రావు, మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ చేరుకొని













సహాయక చర్యలు చేపడుతున్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో బక్రీద్ ఈద్ అల్ అదా వేడుకలను ముస్లిం సోదరులు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా మజీద్‌లు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రమంలోనే ముస్లిం సోదరులు బక్రీద్‌పండుగను భక్తిశ్రద్ధలతో ఈద్గాలవద్దకు వెళ్లి ప్రార్థన నిర్వహించి మత పెద్దలు బోధించే బోధనలను విని తమ పూర్వీకుల సమాధుల వద్ద ప్రార్థనలు గావించి జంతువులను కుర్బానీ చేసి అత్యంత వైభవంగా బక్రీద్ పండుగ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలను పలు పార్టీల నాయకులు తెలిపారు. బక్రీద్ వేడుకల సందర్భంగా సీఐ పి.దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా బచ్చన్నపేట, నర్మెట, రఘునాథపల్లి, తరిగొప్పుల తదితర మండలాలవ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ ఈద్ అల్ అదా వేడుకలను ఘనంగా నిర్వహించారు. బక్రీద్ పండుగను మండలంలోని గ్రామాలలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో, త్యాగానికి మారుపేరుగా నిర్వహించుకుంటారు. కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల ఆర్థికసాయం రెట్టింపుచేయాలి

**-ఎఐటీయుసీ జిల్లాప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్**

జనగామ టౌన్, జూన్ 7 ప్రభాతవార్త :




భవననిర్మాణ కార్మికులకు ఇస్తున్న సంక్షేమ పథకాల ఆర్థికసాయం రెట్టింపుచేయాలని ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ తెలిపారు. శనివారం రోజున గబ్బెట గోపాల్ రెడ్డి భవనంలో జనగామ జిల్లా భవనిర్మాణ కార్మిక సంఘం సమావేశం ఏర్పాటు చేయునైనది. ఈ సమావేశానికి సుద్దాల యాదగిరి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లేనందున కార్మికులు తీవ్రనష్టం ఏర్పడుతుందని, భవనిర్మాణ కార్మికులు ప్రమాద మరణంవల్ల చనిపోతే 6లక్షలు ఇస్తున్నారని, 10లక్షలు ఇవ్వాలని, సహజ మరణముకు 5లక్షలు ఇవ్వాలని, పూర్తీ అంగవైకల్యం పొందితే 10లక్షలు ఇవ్వాలని, పెండ్లి, ప్రసూతి ఆర్థిక సహాయం 30వేల నుంచి 1లక్ష వరకు పెంచాలన్నారు. 60సంవత్సరాలు నిండిన కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5వేల రూపాయలుపెన్షన్ ఇవ్వాలని, రాష్ట్ర జిల్లా కార్యాలయంలో మెమోరాండం ఇవ్వడం జరిగిందని, కానీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఏఐటీయుసీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. కావున తక్షణమే కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలని, బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల అచ్యుత్, చెల్లోజు మల్లేశం, లింగాల రాములు, గోల్కొండ నాగరాజు, చామకూర యాకూబ్, దయ నాగేష్, సిద్ధులు, రాములు, ప్రభాకర్, భుక్య సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం

బచ్చన్నపేట, జూన్ 7 ప్రభాతవార్త:

బచ్చన్నపేట మండలంలోని సాల్వపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో ముదిరాజుల కులదైవం అయిన పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం ఘనంగా ప్రారంభించారు. శనివారం పెద్దమ్మ పెద్దిరాజుల సమక్షంలో శనివారం సాల్వపూర్ ముదిరాజ్ సభ్యులు అందరూ అఖండ దీపారాధన, గంగ పూజ, గణపతి పూజ, హోమంలో పాల్గొనడం జరిగింది సిద్రమతం ఉమాపతి సమక్షంలో ఈ పూజ కార్యక్రమంలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు కులస్తులు పాల్గొన్నారు.

## గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామానికి చెందిన ఓ యువకుడు గోదావరిలో సరదాగా ఈతకు వెళ్లి గల్లంతైన సంఘటన ఇటీవల వెలుగు చూసింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. ఇరవెండి గ్రామానికి చెందిన బి.స్రవంత్ (24) సారపాకలోని ఐటీసీలో క్యాజువల్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు.ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఓ స్నేహితునితో సరదాగా గోదావరిలో ఈతకెళ్లిన స్రవంత్ గల్లంతయ్యాడు.స్నేహితుడు ద్వారా సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు గోదావరిలో గల్లంతైన స్రవంత్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా మృతదేహం శనివారం ఉదయం భద్రాచలం వద్ద లభ్యమయింది. ఈ మేరకు భద్రాచలం పట్టణ ఎస్సై రామకృష్ణ మృతదేహానికి పంచనామా నిర్వహించి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గోదావరిలో మునిగి బాలుడు మృతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణానికి విహారయాత్ర నిమిత్తం వచ్చిన కుటుంబానికి తీరని శోకం మిగిలింది. వివరాలలోకి వెళితే ... హైద్రాబాద్‌కు చెందిన 10 మంది కుటుంబసభ్యులు విహారయాత్రలో భాగంగా శనివారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనం నిమిత్తం భద్రాచలంకు చేరుకున్నారు. ఈ క్రమంలో గోదావరి నది వద్ద స్నానమాచరిస్తుండగా ... గణేష్, స్వప్నలకు చెందిన కుమారుడు అఖిల్‌గౌడ్ (8) ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతయ్యాడు. దీంతో కుటుంబసభ్యులు బిగ్గరంగా అరవడంతో అక్కడే ఉన్న గత ఈతగాళ్ళు కరుకుప్రసాద్ బోటు సహాయంతో వెతకసాగారు. 30 నిమిషాల అనంతరం బాలుడు విగతజీవిగా తేలి ఆడగా వెంటనే ఒడ్డుపైకి తీసుకుని సీపీఆర్ నిర్వహించారు. ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా బాలుడు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు పట్టణ ఎస్సై సంతోష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలుడు మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగించారు.

## తాడ్వాయి ఆశ్రమస్కూల్లో ఉచితకంటిపరీక్షల క్యాంపు

- రాహుల్ ఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం
- ప్రజలు పెద్దసంఖ్యలో హాజరుకావాలి
- సీతక్క ఆదేశాల మేరకు నిర్వహన

తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 07 :



తాడ్వాయి మండల కేంద్రము లోని ఆశ్రమ పాఠశాలలో ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01;00 వరకు నిర్వహించబడునని కాంగ్రేసుపార్టిమండలకమిటిపిలుపునిచ్చింది. తాడ్వాయి మండల కేంద్రము లోని కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరినా కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు సోమవారం రోజున తాడ్వాయి మండల కేంద్రము లో నీ బాలికల ఆశ్రమ పాఠశాల లో ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01;00 వరకు ఉచిత కంటి ఆపరేషన్ ఉచిత కంటి పరీక్షలు చేయబడును. కావున తాడ్వాయి మండల ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరిన తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు తెలిపారు. పిల్లకు , పెద్దలకు మరియు వృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు చేబడును. ఎంపిక చేసిన వారికి కంటిలోపల అద్దం (ఐఓఎల్) అమర్చే శస్త్రచికిత్స భోజనం మరియు వసతి సౌకర్యం ఉచితంగా శంకర కంటి ఆసుపత్రి, హైదరాబాద్ వారు సమకూర్చటం జరుగుతుంది. ప్రయాణ సౌకర్యం ఉచితం. మీరు ఆసుపత్రికి వచ్చేటప్పుడు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి రావలెను. మరియు అదనంగా ఒక జత బట్టలు తెచ్చుకొనవలయును. ఒకసారి ఈ పత్రం చదివిన తరువాత మీరు మీ ప్రక్కవారికి సమాచారం అందించి అవసరమైన వారిని కూడా శిబిరం వద్దకు తీసుకురావలయును. మధ్యతరగతి వారికి మరియు ఆర్థిక స్థోమత ఉన్నవారికి నాణ్యమైన అన్ని రకాల కంటి చికిత్సలను తక్కువ వ్యయంతో చేయబడును. వివరముల కొరకు క్యాంపు నిర్వహకులను సంప్రదించండి. శంకర కంటి ఆసుపత్రి ద్వారా శస్త్ర చికిత్స చేయించుకున్నవారందరూ పున:పరీక్ష కొరకు అదే శిబిరం వద్దకు నిర్దేశించిన తేదిలో హాజరు కాగలరు. ఇతర వ్యాధులతో బాధపడుతున్నవారు, గుండెజబ్బులు, రక్తపోటు, న్యూరో మధుమేహం, మరియు ఉబ్బసం వంటి వ్యాధిగ్రస్తులు, తప్పనిసరిగా అర్హులైన వైద్యుని ద్వారా శస్త్రచికిత్సకై అర్హత ధృవపత్రం తీసుకొని అవసరమైన మందులతో పాటు రావలెను. . ఇంతకుముందు ఆపరేషన్ చేయించుకున్నవారు పాత బొమ్మల చిట్టిని (డిశ్చార్జ్ పత్రం) తీసుకొని రావలెను. ఆపరేషన్ తరువాత డాక్టర్ గారి సలహాలు, సూచనలను తప్పనిసరిగా పాటించవలెను. . ఆపరేషన్ తరువాత డాక్టర్ గారి డిశ్చార్జ్ మందులు మరియు నల్ల అద్దాలు ఇవ్వబడును. శిబిరం వద్దకు వచ్చేవారు ఆధార్ కార్డ్, ఓటరుకార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు మరియు ఫోన్ నెంబరు తీసుకురావలయును.

## ఇందిరమ్మ ఇండ్ల పంపిణీపై అసత్య ఆరోపణలు మాను కోవాలి ,,!!

- తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించరిక
- తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు
- గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పాలనలో ఎన్ని ఇండ్లు ఇచ్చారో చెప్పాలి..

తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 07 :

కాంగ్రేసుపార్టి మండల కమిటి శనివారం అనగా ఈరోజున తాడ్వాయి మండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అత్యవసర సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు హాజరై మాట్లాడుతూ. మూడు సార్లు కేంద్రంలో గెలిచిన బీజేపీ ఘర్ ఆవాస్ యోజన పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇండ్లు ఇచ్చారో నిరూపణ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కావాలని బీజేపీ, బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు బురద జల్లడం సరైన పద్ధతి కాదన్నారు. ములుగు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లతో పాటుగా ఐ.టి.డి.ఏ. తరుపున 1500 ఇండ్లను మంజూరు చేపించిన ఘనత మంత్రి సీతక్క గారిది...నిరంతరం ప్రజా సేవ కోస పరితపిస్తూ ములుగు నియోజకవర్గానికి 5000 ఇందిరమ్మ ఇండ్లను తీసుకువచ్చింది సీతక్క గారు...మంత్రి సీతక్క గారి కీర్తిని, పేరును చూసి ఓర్వలేని నాయకులు కుటిల రాజకీయాలు చేస్తున్నారు...ఇందిరమ్మ ఇండ్ల విషయం లో అవినీతి జరిగితే నిరూపించండి....వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్న గి న్యూస్ ఛానల్ ఖబడ్దార్ అనీ అన్నారు. గత పదేండ్ల పాలనలో నిరుపేదలకు ఇండ్లు లేవన్న సోయి బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులకు ఎందుకు లేదు...ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదలైందనీ. ఖచ్చితంగా ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేలా విడతల వారిగా ప్రతి సంవత్సరం ఇండ్లు ఇస్తాం..మళ్ళీ దసరా పండుగ సందర్భముగా రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అని అన్నారు.నిజంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఏదైనా తప్పు జరిగితే నిరూపించి నిలదీయండి...అంతే కానీ సీతక్క గారి మీద, కాంగ్రెస్ పార్టీ మీద కావాలని అక్కసుతో అసత్య ఆరోపణలు చేస్తే ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటాం...కొంత మంది మీడియా సోదరులు తప్పుడు ప్రచారం చేయటం పద్ధతి కాదని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా మానవతా విలువలను పెంపొందించుకోవాలి..గత వారి పదేండ్ల పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలతో రెండు పడక గదుల ఇండ్లు నిర్మిస్తాం అని ఎందుకు నిర్మించలేదో ఆత్మవిమర్శ చేసుకోవాలి..అంతేకాని ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వ ప్రజా పాలనను, మంత్రి సీతక్క గారిని కావాలని విమర్శిస్తే సహించేది లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ , మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్ , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , సింగిల్ విండో డైరెక్టర్ రంగారబోయిన జగన్ , గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ , మండల నాయకులు జాజ శివ , బండారి చంద్రయ్య , అలెటి జైపాల్ రెడ్డి , గౌనీ మధు , నరసింహులు , కోరం నందు , తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## వేంసూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం...

- ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కోళ్ల ఫారం వ్యాన్...
- ఇద్దరు యువకుల మృతి, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు...

సత్తుపల్లి జూన్ 7 ప్రభాతవార్త :



మృతి చెందిన సాత్విక్

క్రికెట్ మ్యాచ్ ఆటకోసం ముగ్గురు యువకులు దిశాక్రవాహనంపై వెళుతుండగా కోళ్ల ఫారం వ్యాన్ డీ కొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాలయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన వేంసూరు మండలం మర్లపాడు గ్రామ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం వేంసూరు మండలం భరణిపాడు గ్రామానికి చెందిన మల్లెపూల సాత్విక్(22), సూరటి జగదీష్(21), విస్సంపల్లి జస్వంత్ లు ముగ్గురు స్నేహితులు. శనివారం సాయంత్రంమర్లపాడు గ్రామంలో క్రికెట్ మ్యాచ్ ఆడెందుకు ముగ్గురు కలిసి బైక్ పై వెళ్తుండగా మర్లపాడు సమీపంలో దుద్దిపూడి వైపు వెళ్తున్న కోళ్ల వ్యాన్ బైక్ ను బలంగా ఢీ కొట్టింది. ముగ్గురు యువకులకు తీవ్రగాయాలు అవ్వగా మల్లెపూల సాత్విక్ (22) ప్రమాద స్థలం లోనే మృతి చెందగా సూరటి జగదీష్ (21) పరిస్థితి విషమించడంతో ఖమ్మం హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందగా విస్సంపల్లి జస్వంత్ సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఎస్సై కవిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



చికిత్స పొందుతున్న జస్వంత్

## మైనర్ బాలికపై అత్యాచార యత్నం...

- నిందితునిపై ఫోక్సో కేసు నమోదు
- అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించిన పోలీసులు...

చింతకాని ప్రభాతవార్త జూన్ 7 :

మండల పరిధిలోని కొదుమూరు గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని కోర్టుకు తరలించినట్లు వైరా సీఐ సాగర్ తెలిపారు.ఇందుకు సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అర్బన్ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన షేక్ ఇర్ఫాన్ అనే ఓ యువకుడు మండల పరిధిలోని కొదుమూరు గ్రామానికి పాల కోసం శనివారం ఉదయం వెళ్ళిన నిందితుడు మైనర్ బాలిక ఇంటికి వెళ్ళాడు. ఇంట్లో సదురు బాలిక తల్లిదండ్రులు ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఒంటరిగా ఉన్నట్లు నిర్ధారించుకున్న నిందితుడు మైనర్ బాలికపై అత్య చారం చేసేందుకు యత్నిస్తున్న క్రమంలో భయంతో బాలిక కేకలు వేసుకుంటూ బయటికి వెళ్లడంతో చుట్టుపక్కల వారు గమనించి, నిందితున్ని పట్టుకొని దేహశుద్ధి చేసి చింతకాని పోలీసులకు సమాచారం ఇచ్చి వారికి అప్పగించడం జరిగిందని సీఐ తెలిపారు. మైనర్ బాలిక తెలిపిన సమాచారంతో అత్యాచారయత్నానికి పాల్పడిన యువకుడిని పోలీసులు అదుపులో తీసుకొని పలు రకాల సెక్షన్ల కింద అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. బక్రీద్ పర్వదినం రోజు ఈ సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం.

# రామనామంతో మారుమ్రోగిన భద్రాద్రి

## -నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం
## -అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. శనివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



### -భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, సుదర్శనహోమం, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.











## రామాలయంలో నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం భద్రాచలం పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన పొట్లూరి విజయలక్ష్మి రూ.1,00,116ల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.



## భక్తి శ్రద్ధలతో బక్రీద్

**బూర్గం పహాడ్ ,జూన్7, ప్రభాతవార్త:**

బక్రీద్ పండుగను మండల వ్యాప్తంగా శనివారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలు, మసీదులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రవక్త ఇబ్రహీం త్యాగాలను మననం చేసుకున్నారు. ముస్లిం మత పెద్దలు సందేశం ఇవ్వగా చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేదలకు అన్న, వస్త్ర దానాలు చేశారు. సర్వ మానవ సమానత్వానికి ఈ పండుగ ప్రతీకగా మత పెద్దలు వివరించారు.



## బీమా చెక్కు అందజేత

**సారపాక జూన్ 7,ప్రభాతవార్త:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఐటిసి పిఎస్పీడీ కార్మికుడు నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ బీమా చెక్ హైదరాబాద్ లోని వారి నివాసంలో శనివారం అందజేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ద్వారా లభించే ఐదు లక్షల బీమా చెక్కును పినపాక నియోజకవర్గం కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు చేతుల మీదుగా అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులకు పార్టీ 2000 ఎల్లవేళలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు అన్నారు. ఆయనతోపాటు పిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గల్లా నాగభూషయ, టిఎన్టియుసి అధ్యక్షుడు కనకమెడల హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.



## ఏజెన్సీ చట్టాలకు లోబడి షెడ్యూల్ ప్రాంతంలో భూ భారతి సదస్సులు నిర్వహించాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం చిన్న బండిరేవు గ్రామంలో భద్రాచలం డివిజన్ కార్యదర్శి కోరం మురళి ఆధ్వర్యంలో సంఘం కార్యకర్తల అత్యవసర సమావేశంలో ఏఎస్‌పి భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు మాట్లాడుతూ భూభారతి కార్యక్రమాన్ని ఏజెన్సీ ప్రాంతంలో పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని రెవెన్యూ అధికారులను డిమాండ్ చేస్తూ షెడ్యూల్ ప్రాంత నిజమైన ఆదివాసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ధరణి పోర్టల్ పేరుతో ఆదివాసి ఏజెన్సీ భూములను ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా గిరిజనేతర్లకు దోచిపెట్టి పట్టాలు చేసి ఇచ్చిన సంఘటనలు ఉన్నాయని



అదే తీరగా ఎవరైతే రెవెన్యూ అధికారులు ఉన్నారో గిరిజనేతర్ల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములు మరియు గెలిచేనేతర్ల టు గిరిజనేతర్లు కొనుగోలు చేసియున్న భూముల పై విచారణ జరిపించాలని, అట్టి భూమిలకు పట్టా కాకుండా రిజిస్ట్రేషన్ కాకుండా నిలుపొదల చేయాల్సిన అవసరం ఎంతైనా రెవెన్యూ అధికారులకు ఉందని తెలియజేశారు.

# అంతర్గత సామర్థ్యానికి పదును పెట్టేందుకే సమ్మర్ క్యాంపులు

**- ముగింపు వేడుకల్లో కలెక్టర్ జీవి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, జూన్ 7 – ప్రభాతవార్త:**




విద్యార్థులకు భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో గత 36 రోజులుగా జరుగుతున్న సమ్మర్ క్యాంపు శుక్రవారంతో ముగిసింది. ముగింపు వేడుకల్లో కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటుగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఈ సమ్మర్ క్యాంపులో నిస్వార్థంగా బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, ఖోఖో, వాలీ బాల్, క్రికెట్, కబడ్డీ, యోగా, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చిన కోచ్ లకు, ఈ క్యాంపులను ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ జీవి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో 14 క్యాంపులు ఉండగా ప్రస్తుతం 33 సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యతో పాటుగా క్రీడల్లోనూ విద్యార్థులకు ఆసక్తిని పెంచుతున్నట్లు తెలిపారు. జిల్లాలో క్రీడాకారులకు కొదవలేదని వారిలో నైపుణ్యాన్ని వెలికితీస్తే పతకాల వేటలో దూసుకుపోతారన్నారు. ఈ సమ్మర్ క్యాంపు విజయవంతం అవడానికి కోచ్ లతో పాటు పిల్లల తల్లితండ్రుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో పరంధామ రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు,చీఫ్ ప్యాట్రన్ సాబీర్ పాషా,కోశాదికారి కాశీ హుస్సేన్ మరియు కోచ్‌లు, తల్లిండ్రులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

## త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్

**- ముస్లీం మైనార్టీలను వెలివేసే కేంద్రం కుట్రలను తిప్పికొట్టాలి**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- ముస్లీం కుటుంబాలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని**

**కొత్తగూడెం, జూన్ 7 – ప్రభాతవార్త:**



త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం పట్టణ పరిధిలోని బొడగుట్ట ఈద్గా మైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని పండుగలకు కులమతాలకతీతంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. రాగద్వేశాలు వీడనాడి ప్రతి ఒక్కరు సామరస్యా భావాలతో కలిసి మెలిసి జీవించాలని తద్వారా సమాజంలో శాంతిని నెలకొల్పాలన్నారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా పండుగ ఉత్సవాలను అందరూ జరుపుకోవాలని, పండుగలు జరుపుకునే స్థితిలో లేని పేదలకు తమవంతు కర్తవ్యంగా తోడ్పాటును అందించి పండుగ వేడుకల్లో భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ముస్లిం మైనార్టీలను దేశద్రోహులుగా ముద్రిస్తూ వెలివేసే కుట్రలకు పాల్పడుతోందన్నారు.ముస్లిం వ్యతిరేఖ చట్టాలను తీసుకువస్తూ ముస్లిం మైనార్టీలను ముప్పుతిప్పలు పెడుతోందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బంగడుపుకునే నీచ రాజకీయాలకు పాల్పడుతోందని, ఈ కుయుక్తులను కలిసికట్టుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సబ్ డివిజన్ పోలీస్ అధికారి రహమాన్, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, నాయకులు వాసిరెడ్డి మురళి, అన్వర్ అలీ, అమీర్ ఖాద్రి, అయుబ్, ఇస్మాయిల్ ఖాన్, అబ్దుల్ రబ్, ఆబిద్ హుస్సేన్, కరీం పాషా, జావేద్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

**- కార్పోరేషన్ ఏర్పాటుతో మరింత అభివృద్ధి**

**- ఎర్త్ యూనివర్సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు ప్రధానమైన మైలురాలు**

**- త్రాగునీటు సౌకర్యంపై దృష్టి సారించాం.**

**- సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**పాల్వంచ, జూన్ 7 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ...ప్రాణాళికాబద్ధంగా అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం.మౌలిక వసతులు, ప్రజాసంక్షేమానికి పెద్దపీట.విద్యా, వైద్య రంగానికి రూ223.42 కోట్ల నిధులు వెచ్చించాం, 47.87 కోట్ల ప్రతిపాదనలు పంపాము.అదే స్థాయిలో రహదారులు, త్రాగునీటు సౌకర్యంపై దృష్టి సారించాం.కొత్తగూడెం కార్పొరేషన్, ఎర్త్ యూనివర్సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు ప్రధానమైన మైలురాళ్లను దాటాం.800 మెగావాట్ల ధర్మల్ కేంద్రం, మైలారం రాగి గనులు, ఎయిర్పోర్ట్ ఏర్పాటువ్యవరకు విశ్రమించను.కార్పొరేషన్ ఏర్పాటుపై ఎలాంటి అపోహలొద్దు.సీతారామ ప్రాజెక్టు నీటితో జిల్లా పైర్లను తడిపేందుకు కృషి జరుగుతోంది.పర్యాటక రంగం, క్రీడారంగంలో నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలుపుతా.మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.ఏడాదిన్నర పాలనాభివృద్ధి అంశాలను ప్రజాలముందుంచిన ఎమ్మెల్యే.నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రులు బట్టి, పొంగిలేటి, తుమ్మల కు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుతో పాల్వంచ గిరిజన చట్టాలకు ఎటువంటి ముప్పు ఉండబోదని పాల్వంచ ఐడెంటిటీ కాపాడే బాధ్యత తనదని తెలిపారు.విద్యారంగానికి రూ. 223.42 కోట్ల నిధులు మంజూరైనవి, రూ.47.87 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు చేశామన్నారు.ఆర్ అండ్ బి కోసం రూ. 652 కోట్ల నిధులు మంజూరైనవి.మున్సిపాలిటీల అభివృద్దిలో భాగంగా 12+ 10 కోట్లు పాల్వంచ మున్సిపాలిటీకి, 18 కోట్లు కొత్తగూడెం మున్సిపాలిటీకి మంజూరు చేయించామన్నారు. పంచాయతీరాజ్ విభాగానికి రూ. 65 కోట్ల నిధులు మంజూరైనవని, 25.5 కోట్ల నిధుల కోసం అనుమతులు వచ్చి ఉన్నాయన్నారు.ఇరిగేషన్ కోసం రూ.59.5 కోట్ల నిధులు మంజూరైనవి, నియోజవర్గంలో ఇప్పటివరకు మొత్తం 24 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుంది, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 15 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందే విధంగా నిర్మాణం జరుగుతుంది కానీ నా ప్రతిపాదనలతో అదనంగా మరో 25 వేల 409 ఎకరాలకు సాగునీరు అందరు ఉన్నది. మిషన్ భగీరథ పథకం కింద రూ. 11.8 కోట్ల నిధులు వెచ్చించాం, మరో ఆరు కోట్ల నిధులు పైప్ లైన్ నిర్మాణానికి అవసరం ఉన్నది ప్రతిపాదనలు పంపించాం. రాష్ట్రంలోనే అత్యధికంగా డయాలసిస్ బెడ్లు కలిగిన నియోజకవర్గం ఉన్నది. కొత్తగూడెం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో 15 డయాలసిస్ యూనిట్లు నడుస్తున్నవి మరొక ఐదింటికి ప్రతిపాదనలు పంపి ఉన్నాము. పాల్వంచ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చటానికి ప్రతిపాదనలు పంపాము. పాల్వంచ ఆస్పత్రిలో వివిధ విభాగాల పరికరాల కొనుగోలుకు 80 లక్షలు వెచ్చించాం. కొత్తగూడెం కేంద్రంగా ఈఎస్ఐ హాస్పటల్ త్వరలోనే ఏర్పాటు చేస్తాం.అతి త్వరలోనే కొత్తగూడెంలో ఆగిపోయిన 76జీవో అమలకు, పాల్వంచలోని 444,727,817,999 సర్వే నెంబర్లు సమస్యకు శాశ్వత పరిష్కారం వస్తుంది. పాల్వంచ కొత్తగూడెంలో రెండు పట్టణాల్లో ఆటోనగర్ ఏర్పాటు చేయటానికి ప్రతిపాదనలు పంపి ఉన్నాం. సీఎం రిలీఫ్ ఫండ్ కింద 1300 చెక్కులు 2 కోట్ల 61 లక్షల 23 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రజలకు అందించాం. పాల్వంచలో కొత్తగూడెంలో వేరువేరుగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపి ఉన్నాం. ట్రైబల్ వెల్ఫేర్: 9.83 కోట్ల నిధులు మంజూరైనవి, 55.3 కోట్ల నిధుల కు ప్రతిపాదనలు పంపాము. జియో లాజికల్ పార్క్ ఏర్పాటుకు, పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. ఐటీ హబ్ ఇండస్ట్రియల్ పార్కుల అతి త్వరలో ఏర్పాటు చేయబోతున్నాం. జర్నలిస్టులకు బిపిఎల్ క్రింద ఇంటి స్థలాలను కేటాయించి తీరుతామన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు నిమ్మల రాంబాబు, అన్నారావు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్ రావు, నరహరి నాగేశ్వరరావు, మనెం వెంకన్న, చెరుకూరి శేఖర్, టీవీ సత్యనారాయణ, ఆవుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఐకమత్యంగా సోదర భావంతో జీవించాలి: ఎమ్మెల్యే

**కొత్తగూడెం టౌన్, జూన్ 7 – ప్రభాతవార్త:**



బక్రీద్ సందర్భంగా కొత్తగూడెం ఈద్గాలో శనివారం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా,డీఎస్పి రెహమాన్,రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూ ఘర్ అధ్యక్షులు డా. నయీమ్ ఖురేషి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.అందరూ ఐకమత్యంతో సమైక్యతతో సోదర భావంతో జీవించాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

**కొత్తగూడెం టౌన్, జూన్ 7 – ప్రభాతవార్త:**



బ్యాట్మెంటన్ ఛాంపియన్ షిప్ పోటీలను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుటాస్ వేసి ప్రారంభించారు. వేపలగడ్డ లోని వివిన్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి బ్యాట్మెంటన్ ఛాంపియన్ షిప్ పోటీలను టాస్ వేసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొని మాట్లాడారు. ఐటీడీఏ పిఓ రాహుల్ బ్యాట్మెంటన్ పోటీల్లో పాల్గొని క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రవి కుమార్, జనరల్ సెక్రటరీ డాక్టర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ జరుపుకున్న ముస్లిం సోదరులు

**పాల్వంచ, జూన్ 7 – ప్రభాతవార్త:**

బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యేక నమాజ్‌లు జరిగాయి. పాల్వంచ పట్టణంలోని ఇందిరా కాలనీ అలాగే ఒడ్డుగూడెంలోని అదేవిధంగా పాత పాల్వంచ, మంచికంటి నగర్, సూర్య నగర్, సోనియా నగర్ తదితర ప్రాంతాల్లోని ఈద్గాలలో ముస్లిం సోదరులు ఘనంగా నమాజ్ ఆచరించారు. శనివారం ఉదయం నమాజ్ కార్యక్రమంలో ముస్లింలంతా పాల్గొని నమాజ్ ఆచరించారు. మహిళలకు కూడా తొలిసారిగా నమాజ్ చేయడానికి అవకాశం కల్పించడంతో పాటు, మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశేషం.



# ప్రధానమంత్రి మోడీతోనే అభివృద్ధి సాధ్యం

- మోడీ పాలన ప్రజలకు వివరించాలి ..

- బిజెపి నేత మాలోత్ గాంధీ నాయక్

లక్ష్మీదేవిపల్లి, జూన్ 7 – ప్రభాతవార్త:



ప్రధానమంత్రి మోడీతోనే అభివృద్ధి సాధ్యమని లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలత్ గాంధీ నాయక్ అన్నారు. మోడీ పాలనలో అన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉన్నాయని పేర్కొన్నారు. మోడీ పాలన అనేది ఎంతో పారదర్శకంగా సాగుతుందని చెప్పారు. శనివారం మండల పరిధిలోని లాలు తండ గ్రామంలో మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ 11 ఏళ్ల మోడీ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అనంతరం గొడుగు శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి వెళ్లి మోడీ 11 నెలలో






చేసిన అభివృద్ధి గురించి ప్రతి కార్యకర్త ప్రజలకు వివరిస్తూ మోడీ అందించే పథకాల గురించి వివరించాలని పేర్కొన్నారు. అదేవిధంగా వన్ నేషన్ వన్ రేషన్ దేశంలో అమలు చేస్తున్నామని తెలిపారు. ఉగ్రవాద రహిత దేశంగా చేసేందుకు మోడీ చర్యలు తీసుకుంటున్నారని ఉగ్రవాద స్థావరాలను ఎలా ధ్వంసం చేశారో ప్రపంచ దేశాలు సైతం భారత్ వైపు చూశాయని తెలిపారు. బిజెపి మహిళ పక్షపాతి పార్టీ అని కుల మతాల అతీతంగా పనిచేస్తుందని బీసీ కమిషన్ చట్టబద్ధత కల్పించామని కాంగ్రెస్ ప్రభుత్వానికి బిజెపి ప్రభుత్వానికి నక్కకు నాగలలోకానికి ఉన్న తేడా ఉందని ఇండియా ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరిస్తున్నారని తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రెడ్డెం నవీన్ కుమార్, మాలోత్ లక్ష్మణ్, చంద్రగిరి రమాదేవి, గోవిందా చారి, ధనలక్ష్మి, పారిపత్తి వెంకన్న, మాలోత్ మహాలక్ష్మి, తేజావత్ అరుణ, పవన్ కళ్యాణ్, పూనం శివకృష్ణ, బాదావత్ వినోద్ కుమార్, కడలి రఘు, గౌరీ సంపత్, తండా సతీష్, పాసిని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి గుడి ఉద్యోగి ప్రమాద మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల

పాల్వంచ టౌన్, జూన్ 7 – ప్రభాతవార్త:

పాల్వంచ మండలం పరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వున్న ప్రసిద్ధి చెందిన పెద్దమ్మతల్లి దేవాలయంలో రికార్డు అసిస్టెంట్ గా పని చేస్తున్న కుంచాల సూర్యనారాయణ ప్రమాదవశాత్తు మరణించారు. శనివారం కేశవాపురం గ్రామంలోని ఆయన స్వగృహంలో భౌతికకాయానికి రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు కొత్వాల ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీగిది యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, గంధం నర్సింహారావు, కోడి వెంకటేశ్వర్లు, అజ్మీరా రమేష్, ముగిస్తే ముసలయ్య,



గంధం వెంగళరావు, తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా ఈద్ - ఉల్ - అధా వేడుకలు

- ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు

చంద్రుగొండ ప్రభాతవార్త :



త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లింలు శనివారం (ఈద్ఉల్అధా) ను ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రవక్తల అచంచలమైన దైవ భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుంది. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ ఇస్తుంది. కాగా బక్రీద్ సందర్భంగా మండల కేంద్రంలోని చంద్రుగొండ, తిప్పనపల్లి,



మహమ్మద్ నగర్ గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థన అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం దేవుడు పేరు మీద మేకలను కుర్బానీ ఇచ్చి మూడు భాగాలుగా విభజించి ఒకటి పేదలకు, రెండవది బంధువులకు, పంపిణీ చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీజేపీ పట్టణ, మండల కార్యవర్గ సమావేశం

పాల్వంచ టౌన్, జూన్ 7 – ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ పాల్వంచ పట్టణ, మండల కార్యవర్గ సమావేశం లక్ష్మీ లేక్వ్యూ ఫంక్షన్ హాల్ నందు పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ముందుగా పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం పర్యావరణ వారోత్సవాల సందర్భంగా మొక్కను నాటడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ కౌన్సిల్ సభ్యులు పైడిపాటి రవీందర్ గారు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా పాల్వంచ పట్టణనూతన కమిటీ సభ్యులకు



నియామక పత్రాలు అందజేయడం జరిగింది.




# త్యాగానికి, భక్తికి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్ పండుగ

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, దీదిలీఖ మాజీ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, జూన్ 7 – ప్రభాతవార్త:



త్యాగనిరతికి, భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, దీదిలీఖ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లింలు పవిత్రంగా జరుపుకునే పండుగ బక్రీద్ సందర్భంగా పాల్వంచ పట్టణం పరిధిలోని ఇందిరకాలనీ లోని ఈద్గా వద్ద కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రైస్తవులు కులమతాలకతీతంగా మతసామరస్యాన్ని కాపాడాలన్నారు. ఆపదలో వున్నవారిని, సహాయాన్ని అర్థించిన వారిని ఆదుకునే తత్వం అందరికి ఉండాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కేఆచార్యులు, రిటైర్డ్ ఏడీఈ వై. వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, చాంద్ పాషా, ఉండేటి శాంతివర్ధన్, ఎస్కే బాషా, అజీత్, షఫి, వేణు, రమేష్, యాకుబ్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడులలోనే విద్యార్థుల భవిష్యత్తు

- ప్రైవేటు బడులు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు

- గిరిజన గ్రామంలో బడిబాట

లక్ష్మీదేవిపల్లి, జూన్ 7 – ప్రభాతవార్త:




సర్కారు బడులలోనే విద్యార్థుల భవిష్యత్తు పెంపొందిస్తుందని నాణ్యమైన విద్య బోధన ద్వారానే వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని ప్రైవేటు బడులు వద్దని ప్రభుత్వ బడులే ముద్దు అని శనివారం బూర్గంపహాడ్ మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలురు)ఆధ్వర్యంలో ఉప్పుసాక గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ వలస గోత్తికోయ ఆదివాసీ గ్రామం లో విద్యపై అవగాహన కల్పించే బడిబాట కార్యక్రమం.... నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ..రూప్లా, హరిలాల్, సీతారాం.. గ్రామస్తులకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల ద్వారా విద్యార్థులకు అందుతున్న ఉచిత నేస్తంనిలయం, వసతి, భోజనం, యూనిఫాంలు, బూట్లు, షూస్, నోట్ బుక్స్ ఇతర సౌకర్యాల గురించి తెలియజేశారు. గ్రామస్థులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యపై ఆసక్తి చూపారు. వలస గ్రామాలలో విద్యలో భాగస్వామ్యాన్ని పెంపొందించే ఈ కార్యక్రమం మంచి ఆదరణ పొందిందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మినీ పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్**

**- మండుటెండలో కొనసాగిన యువ చైతన్య సైకిల్ యాత్ర**

**బోనకల్, ప్రభాతవార్త :**





జిల్లాలో మినీ పరిశ్రమలు ఏర్పాటు చేసే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనిడివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగాని వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు, ఆన్లైన్ బెట్టింగ్ లతో యువత ను కాపాడాలంటూ డివైఎఫ్ఐ చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి శనివారం ఉదయం చేరుకుంది. ముష్టికుంట్ల గ్రామం వద్ద గ్రామస్తులు, ప్రజాసంఘాల బాధ్యులు, టీఎస్ యుటిఎఫ్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు ఇంటి వద్ద సైకిల్ యాత్ర బృందానికి తేనేటి విందు ఇచ్చారు. అనంతరం ముష్టికుంట్ల గ్రామంలో ప్రధాన వీధుల గుండా సాగిన ఈ సైకిల్ యాత్ర బోనకల్ చేరుకుంది. ఈ సైకిల్ యాత్ర రావినూతల, పెద్దబీరవల్లి, గోవిందాపురం ఎల్, లక్ష్మీపురం, తూటికుంట్ల గ్రామాల వరకు కొనసాగింది. యాత్ర బృందం తూటికుంట్లలో రాత్రి బస చేసింది. ఆయా గ్రామాలలోకి సైకిల్ యాత్ర ప్రవేశించగానే గ్రామ శివారులోనే ప్రజా సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రావినూతల గ్రామంలో గుమ్మ ముత్తా రావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. రావినూతల లోనే అంబేద్కర్ విగ్రహానికి అనగాని వెంకటేష్, డివైఎఫ్ఐ సైకిల్ యాత్ర బృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభలలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ ఉపాధ్యక్షుడు మడిపల్లి గోపాలరావు, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి తుళ్లూరు రమేష్, ఐద్వా మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ సునీత మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మారకద్రవ్యాలు, ఆన్లైన్ బెట్టింగులతో యువత భవిష్యత్తు అంధకారం అవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని నిర్మూలించవలసిన ప్రభుత్వాలే పట్టించుకోవటం లేదని వారు విమర్శించారు.ఈ కార్యక్రమంలో బోనకల్ ఎస్ఐ పొదిలి వెంకన్న. తెల్లాకుల శ్రీనివాసరావు. ఉప్పర శ్రీనివాసరావు. సిపిఐ నాయకులు యంగల ఆనందరావు.ఆకిన పవన్. టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు గుగులోతు శారద, మండల ఉపాధ్యక్షుడు పి గోపాలరావు, కే సురేష్, సిహెచ్ కోటేశ్వరరావు, యన్ నాగ మహేష్, ఎం సరస్వతి, ప్రశాంత్, ఎం నరేంద్ర సింహ, సానం ప్రసాద్, కే నిర్మల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# ముష్టికుంటలో ఘనంగా బక్రీద్ వేడుకలు

**బోనకల్, ప్రభాతవార్త :**



మండలంలోని అన్ని బోనకల్. ముష్టికుంట్ల. వివిధగ్రామాల్లో శనివారం బక్రీద్ (ఈద్ఉల్ఫితర్) వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆయన ముష్టికుంట్ల గ్రామంలో బక్రీద్ పర్వదినం సందర్భంగా వాజిద్ నవాజును ఆచరించారు. ప్రత్యేక దువా ను పాటించారు. ప్రార్థన స్థలాల కు ముస్లిం సోదరులు చిన్నలు పెద్దలు అని తేడా లేకుండా పండగ రోజు కొత్త బట్టలతో బక్రీదు ప్రత్యేక నవాజ్ ను నిర్వహించారు. నవాజ్ అనంతరం ఒకరినొకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆ లింగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ పెద్దబాబు. షేక్ సాహజాన్. షేక్ ఉద్దండు సాహెబ్ . మీరా సాహెబ్.మజీద్ సదర్ షేక్ శుక్రు అహ్మద్, షేక్ రఫీ, మదర్ సాహెబ్, నాగుల మీరా, ఇలియాస్, ఆదాం, రంజాన్, ఇబ్రహీం, బాబు, జానీ మియా, మస్తాన్, జాన్ పాషా టైలర్, మీరా సాహెబ్, ఖాసిం, అబ్దుల్, ఖాసీం సాబ్, చాంద్, జిలాని పాల్గొన్నారు.

# నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు

**- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న డిప్యూటీ సీఎం**

**మధిర జూన్ 7 ప్రభాతవార్త :**

మధిర నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. 1970లో ప్రారంభమైన ఈ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం వరకు సుమారు 15 వేల మంది విద్యనుభ్యసించారని, ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన అనేకమంది వివిధ రంగాల్లో ఉన్నత స్థితికి ఎదిగి ప్రపంచంలోని పలు దేశాల్లో స్థిరపడి ఉన్నారు. అలాగే అనేకమంది సీనియర్ సిటిజెన్లుగా ఈ





ప్రాంతంలో ఉన్నవారు వారి పిల్లలు మూడో తరం వారు ఉన్నత రంగాల్లో స్థిరపడడం ఈ కళాశాల గొప్పతనంగా చెప్పుకుంటారు. ఇటీవలే డిప్యూటీ సీఎం ఈ కళాశాల పునర్నిర్మాణానికి మౌలిక వసతుల కల్పనకు సుమారు 20 కోట్ల రూపాయలను మంజూరు చేయడం ఆ మేరకు నిర్మాణ పనులు ప్రారంభం కావడం తెలిసిందే. మధిర ప్రాంతం అవిభాజ్య వరంగల్ జిల్లాలో తాలూకా కేంద్రంగా ఉన్న సమయంలో విద్యా రంగానికి హబ్ గా ఉండగా మధిర సిరిపురం జూనియర్ కళాశాలలు ఉన్నత విద్యారంగానికి మార్గదర్శక పాత్ర నిర్వహించాయి. 2000 సంవత్సరం వరకు ఒక వెలుగు వెలిగిన ఇంటర్ విద్యారంగం ప్రైవేటు విద్యాసంస్థల ఏర్పాటుతో ఏడాదికి ఏడాది తిరోగమన దిశలో విద్యార్థుల ప్రవేశాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ ఏర్పడిన తర్వాత ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం అన్న హామీలో భాగంగా మధిర నియోజకవర్గం లో గత ప్రాబవాన్ని తిరిగి విద్యారంగంలో మధిరకు సుస్థిర స్థానాన్ని కల్పించే దిశగా ఇంటిగ్రేటెడ్ కళాశాలలో విద్యాసంస్థలు ఏర్పాటుకు అలాగే ఈ ప్రాంతంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తామని ఎన్నికల హామీలు భాగంగా ఆ దిశగా అడుగులు వేయడం ఈ ప్రాంత పేద మధ్యతరగతి వర్గాలకు ఆనందాన్ని ఇచ్చే అంశంగా మారింది. ఈ క్రమంలో మధిర జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తూ ప్రభుత్వానికి పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్న దిశగా కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం జరిగినట్లు నిర్వాహక పూర్వ విద్యార్థుల కమిటీ వెల్లడించింది. అంగరంగ వైభవంగా 1970 నుండి నేటి వరకు విద్యార్థులుగా ఉన్న ప్రతి బ్యాచ్ లోని వారిని సాదరంగా ఆహ్వానించే విధంగా గడిచిన మూడు నెలలుగా కమిటీ ప్రణాళికలతో ఏర్పాట్లను పూర్తి చేసింది. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు అనేకమంది ఆర్థిక సామాజిక రంగాలలో సమాజంలో ఉన్నతంగా ఉండడం ద్వారా రానున్న రోజుల్లో ప్రభుత్వం చేపడుతున్న ఎడ్యుకేషన్ హబ్ సంకల్పం లో వారి భాగస్వామ్యం ఉండే అవకాశం ఉండనున్నట్లు పరోక్షంగా వారు పేర్కొనడం భవిష్యత్ తరాలకు మధిర విద్యారంగంలో మరో మైలురాయిగా నిలిచేందుకు దోహదపడనున్నందుకు సంకేతంగా ఉత్సవాలు జరగనున్నాయని చెప్పవచ్చు. పెద్ద ఎత్తున ఏర్పాట్లతో పాటు ఆహ్వానాల నేపథ్యంలో భారీగా కళాశాల పూర్వ విద్యార్థులు, ఈ వేడుకలకు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

**మధిర జూన్ 7 ప్రభాతవార్త :**



వివిధ ఆసుపత్రులలో చికిత్సలు పొంది ఆ ప్రభుత్వ ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్న 20 మంది లబ్ధిదారులకు రూ.8.49 లక్షల విలువైన సిఎంఆర్ ఎఫ్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అందజేశారు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో మధిర, అల్లినగరం , ఖమ్మంపాడు, కృష్ణాపురం, మహాదేవపురం, సిరిపురం, సిద్దినేని గూడెం, గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధిర శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ..మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో ఈ చెక్కులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు చావా వేణు అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి డైరెక్టర్ అద్దంకి రవికుమార్ దుంప వెంకటేశ్వర రెడ్డి షేక్జహంగీర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మధిరకు రానున్న డిప్యూటీ సీఎం

**మధిర జూన్ 7 ప్రభాతవార్త :**



మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం మధిరకు రానున్నారు. మధిరలో నిర్వహిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో ఆయన పాల్గొననున్నారు. హైదరాబాదు నుండి బయలుదేరి ఉదయం 11 గంటలకు ఖమ్మం చేరుకుని అక్కడ అధికారులతో సమావేశం అవుతారు. అక్కడినుండి రోడ్డు మార్గంలో మధిరకు చేరుకొని గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు హాజరవుతారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి హైదరాబాద్ బయలుదేరు వెళ్తారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**మధిర జూన్ 7 ప్రభాతవార్త :**



ముస్లింల పవిత్ర బక్రీద్ పండుగ దినోత్సవం శనివారం మధిర మండలంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఖాజీపురం గ్రామం లోనీ ఈద్గా నందు బక్రీద్ పండుగ సందర్భంగా గ్రామ ప్రజలందరు కలిసి పండుగ నమాజ్ జరుపుకోవడం జరిగింది. అలాగే పట్టణంలోనూ దెందుకూరు, ఖమ్మంపాడు నిదానపురం మాటూరు తదితర గ్రామాల్లో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# వైద్యం వికటించి మరో ప్రాణం బలి...

**- ప్రాణం ఖరీదు... మాట్లాడుకున్నంత....**

**- ఆపరేషన్ సమయంలో మత్తు ఎక్కువ అవడమే కారణం అంటున్న కుటుంబ సభ్యులు**

**- ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి మృతదేహం తరలింపు**

కొత్తగూడెం, జూన్ 7 - ప్రభాతవార్త:

తనకు తెలిసిన వారి ద్వారా పొరుగు రాష్ట్రం నుంచి ఇక్కడికి వచ్చారు. మంచి వైద్యం.. తక్కువ ధరకే వైద్యం అందిస్తారు.. ఖచ్చితంగా మీకు నయం అవుతుందని తెలుసుకున్న వారు వారం రోజుల పాటు ఇక్కడే ఉన్నారు... వైద్యుడు దేవుడితో సమానం... ఆయన హస్తవాస్తి... చేతి మహిమ... ఖచ్చితంగా నయమై తిరిగి ఇంటికి వస్తానని కుటుంబ సభ్యులతో చెప్పి వచ్చిన వ్యక్తి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. ప్రతీ విషయంలో డబ్బులు ఖర్చు పెట్టాలంటే వెనకడుగు వేసే వారు వైద్యం చేయించుకోవడం కోసం ఆలోచించకుండా ఖర్చు పెట్టడానికి ముందుకొస్తారు. అలా వారి ఆలోచనలను ఆసరా చేసుకొని ప్రైవేట్ ఆస్పత్రులు డబ్బులు గుంజేందుకు వచ్చిరాని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

మనిషికి ఉన్న రోగం, జబ్బు తగ్గించుకోవడానికి ఎంతో నమ్మకంతో వైద్యుడు దగ్గరికి వెళ్తాం. సరైన వైద్యం దక్కితే రోగి స్వస్థత పొందుకొని సంతోషంతో ఇంటికి తిరిగి చేరుకుంటారు, కొన్ని సందర్భాల్లో రోగులుఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో తమకు దగ్గరలో లేదా తెలిసిన ఆర్ఎంపీలు చెప్పిన మాటలు విని ఆధునిక హంగులతో ఏర్పాటుచేసిన బోర్డులు భవనాలను చూసి మోసపోయి అర్హతలేని వైద్యుల దగ్గర వైద్యం కోసం వెళ్లిన తర్వాత వైద్యం వికటించి మరణిస్తున్న సందర్భాలు చాలానే చూస్తుంటాం అలాంటి సంఘటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో చోటుచేసుకుంది. మే నెలలో ఎన్ కె నగర్ గ్రామపంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న మహిళ చికిత్స నిమిత్తం ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి వైద్యం వికటించి మృతి చెందిన సందర్భంలో ఆసుపత్రి యాజమాన్యం హుటాహుటిన కుటుంబ సభ్యులతో చర్చలు జరిపి మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. నెలరోజులు గడవకముందే మండలంలో మరొక సంఘటన జరగడంతో మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల నిర్వహణపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం. జిల్లాలో ప్రధానంగా కొత్తగూడెం పాల్వంచ భద్రాచలం మణుగూరు కేంద్రాలలో వందలకు పైగా ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్నారు వీటికి అనుబంధంగా రక్తపరీక్ష కేంద్రాలు డయాగ్నస్టిక్స్ కూడా ఏర్పడ్డాయి. ముఖ్యంగా జిల్లా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ప్రవేట్ ఆసుపత్రుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలి, ప్రవేట్ ఆసుపత్రుల నిర్వహణలో ఉన్న లోపాలను నియంత్రించడంలో విఫలం కావడంతో ప్రవేట్ ఆసుపత్రులలో అనుమతి లేని సిబ్బందితో వైద్యం నిర్వహించడం, సాంకేతిక పరిజ్ఞానం అనుభవం లేని వారితో రక్త పరీక్ష కేంద్రాలు, డయాగ్నస్టిక్ సెంటర్లో నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లా వైద్యశాఖ అధికారులు నిబంధనలను పాటించకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులకు కేవలం షోకాజు నోటీసులు తోనే సరిపెట్టుకోవడంతో చుంచుపల్లి మండలంలో ప్రవేట్ ఆసుపత్రులపై నియంత్రణ విఫలమైనట్టుగా పలువురు చర్చించుకుంటున్నారు.



మృతదేహం వద్ద రోధిస్తున్న భార్య

### - వైద్యం కోసం వస్తే .... చంపేశారు...

కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా వాస్తవాయి మండలం కంభంపాడు కు చెందిన కంభంపాటి కోటేశ్వరరావు నడుము నొప్పి చికిత్స కోసం తన తెలిసిన వారి ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ లోగల ప్రవేట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం జూన్ నెల రెండో తారీకు ఆసుపత్రిలో జాయిన్ అయ్యారని వారం రోజుల చికిత్స అనంతరం శుక్రవారం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఆపరేషన్ నిర్వహించాలంటూ మత్తు ఇంజక్షన్ ఇచ్చారని, అటుపై తెల్లారే వరకు వెంటిలేటర్ పై ఉంచి ఉదయాన్నే రోగి పరిస్థితి విషమంగా ఉందంటూ మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారని తెలిపారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు శవాన్ని మీరు తీసుకువచ్చారని చెప్పడంతో విస్తుపోయిన కుటుంబ సభ్యులు చికిత్స చేసిన డాక్టర్ను నిలదీసేందుకు తిరుగు ప్రయాణమై వస్తుండగా మార్గమధ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు సుజాతనగర్ ప్రాంతంలో అంబులెన్స్ వాహనాన్ని ఆపడంతో అంబులెన్స్ డ్రైవర్ వాహనాన్ని వదిలిపెట్టి పారిపోయాడని తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారని తెలిపారు. మృతుడి కుటుంబానికి ఆస్పత్రి యాజమాన్యం ఆర్థిక సాయం అందించడంతో ఇరు వర్గాలు రాజీ పడినట్లు తెలిపారు. పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

### - అనుమతులు లేకపోయినా వైద్యం...

జిల్లా కేంద్రంగా కొత్తగూడెం ఏర్పాటు కావడంతో ప్రైవేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వచ్చిరాని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అసలు డాక్టర్ పట్టా లేకపోయినా కానీ ఎంబీబీఎస్ అంటూ బోర్డులు పెట్టుకోవడంతో పాటు మల్టీ స్పెషాలిటీ వైద్యశాల అంటూ కొత్త హంగులు, అందరినీ ఆకర్షించే విధంగా ఇంటీరియర్ డిజైన్లు చేయించడంతో ఇదేదో పెద్దాసుపత్రి అనుకొని ప్రజలు నిలువునా మోసపోతున్నారు. అసలు వచ్చిరాని వైద్యం, అక్కడ ఉన్న సిబ్బంది కూడా ఏమీ తెలియని వారు, అరకొరగా వైద్య సేవలు అందించడం, తీరా ఇదంతా తెలిసిన తర్వాత బిల్లు మొత్తం తడిసిమోపెడవుతోంది. తాము ఇంటికి వెళ్తామని చెప్పినా కానీ ఏదో ఒక కారణం చూపిస్తూ లేనిపోని రోగాలు అంటగడ్డి ప్రజలను మోసం చేస్తున్నారు. అందుకే శుక్రవారం జరిగిన ఇప్పుడు సాక్షంగా మారింది. జిల్లా వైద్యాధికారులు కొత్తగూడెంలోని ఆస్పత్రులను తనిఖీ చేసి అన్నింటికి అనుమతులు ఉన్నాయా లేదా, నిబంధనల మేరకు వైద్యం చేస్తున్నారా లేదా అని పరిశీలించి అనుమతులు లేని వాటిని సీజ్ చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



ఆస్పత్రి వద్ద మోహరించిన పోలీసులు

# పోడు పంటలకు ప్రాణం...!!

**పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం**

**విద్యుత్ శాఖ సర్వే**

**సస్యశ్యామలంగా మారనున్న బీడు భూములు**

**కొండ రెడ్ల గ్రామాల్లో ప్రయోగాత్మకం**

**ఫలిస్తున్న ఐటీడీఏ పీవో రాహుల్ చర్యలు**



భద్రాచలం,ప్రభాతవార్త :

గిరిజన రైతాంగం హర్షాతిరేకాలు కొండ కోనలే ఆవాసంగా...అడవి తల్లి ఒడి బడిగా...తరతరాల సంప్రదాయానికి పెట్టింది పేరైన అడవి బిడ్డల కల త్వరలో సాకారం కాబోతోంది. తమ జీవన విధానంలో ప్రధాన భాగం వ్యవసాయ ప్రగతికి భద్రాచలం ఐటీడీఏ అండగా నిలబడింది. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నా గిరిజన అటవీ పోడు భూములకు పట్టాలివ్వటమే కాదు..ఆ భూములను సస్యశ్యామలంగా మార్చేందుకు ఐటిడిఏ పిఓ బి. రాహుల్ ఐఏఎస్ నడుం బిగించారు. గిరిజన విద్య, వైద్య, సాంస్కృతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ఇప్పటికే ఖిఖి గిరిజన బాంధవుడిఖిఖిగా చక్కని పేరు తెచ్చుకున్న పిఓ రాహుల్ మరో వినూత్నమైన సహాయానికి శ్రీకారం చుట్టారు. మారుమూల అటవీ పల్లెల్లో నివాసముంటున్న కొండ రెడ్ల జీవితాల్లో వెలుగులు నింపటానికి వారికి ప్రభుత్వం కేటాయించిన అటవీ పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలకు ఉపక్రమించారు. పట్టా పోడు బీడు భూములను పంట భూములుగా సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు విద్యుత్ సౌకర్యం కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించారు. దీంతో అతి త్వరలోనే అశ్వరావుపేట, దమ్మపేట మండలాల్లోని పలు కొండారెడ్డి ఆవాస ప్రాంతాల్లో పోడు భూములు విద్యుత్ సౌకర్యానికి నోచుకోనున్నాయి. పిఓ రాహుల్ దూరదృష్టి గిరిజన రైతాంగానికి వరంగా మారింది



### పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం

తరతరాలుగా గిరిజన రైతాంగం పోరాడి తాము ఇప్పటికే సాగు చేసుకుంటున్న పోడు భూములకు ప్రభుత్వం నుంచి పట్టాలు పొందారు. కేవలం ఈ భూముల్లో ఆకాశవాయి పంటలు మాత్రమే పండుతున్నాయి. అతివృష్టి,అనావృష్టితో ప్రతి ఏటా పోడు పట్టా భూముల్లో పంటలు గిరిజన రైతాంగం నోటికి రాకుండానే పాడైపోతున్నాయి. ఈ విషయాన్ని గమనించిన భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ గిరిజన పోడు పట్టా భూములు బీడు భూములను సస్యశ్యామలంగా మార్చే పనిలో పడ్డారు. ఈ సమస్యపై ఐటిడిఏ పీఓ వ్యవసాయ శాఖ అధికారులతో పలుమార్లు ముచ్చటించారు. విద్యుత్ శాఖ తో కూడా సంప్రదింపులు జరిపారు. ఆయా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తే మోటార్ల ద్వారా గిరిజన రైతాంగం పట్టా పోడు బీడు భూములను పంట భూములుగా మార్చేందుకు వీలు కలుగుతుందని తద్వారా గిరిజన రైతాంగం అభివృద్ధి బాట పడుతుందని భావించారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి కూడా నివేదించారు. గిరిజన తెగల్లో కొండలు,గుట్టలకే పరిమితమైన కొండరెడ్ల పోడు పట్టా భూములకు ప్రధానంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి నివేదికలు పంపడంతో సానుకూలంగా అనుమతులు లభించాయి. తెలంగాణ రాష్ట్రంలోనే ఏ ఐటీడీఏలో కూడా పోడు భూముల్లో విద్యుత్ సౌకర్యంకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అది కేవలం భద్రాచలం ఐటీడీఏకే దక్కటం గమనార్హం. గిరిజన రైతుల పోడు పట్టా భూముల్లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకు అటవీశాఖ అడ్డంకులు లేకుండా పిఓ రాహుల్ ముందస్తుగా చర్యలు తీసుకున్నారు.

### కొండరెడ్ల గ్రామాల్లో ప్రయోగాత్మకం

.భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని అశ్వరావుపేట మండలం వినాయకపురం కొండరెడ్ల ప్రాంతాల్లో 5.975 హెక్టార్ల పోడు భూములు త్వరలో విద్యుత్ సౌకర్యానికి నోచుకోనున్నాయి. ఇక్కడ దాదాపు 37 మంది కొండ రెడ్ల రైతుల పోడు పట్టా భూములకు మేలు చేకూరనుంది. అదేవిధంగా దమ్మపేట మండలం గురువాయుగుండంలో 0.375 హెక్టర్ల పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం ఏర్పరచనున్నారు. 8 మంది కొండ రెడ్ల రైతులకు ప్రయోజనం చేకూరనుంది.ఆయా పోడు పట్టా భూములకు ఇప్పటికే ఫారెస్ట్ అనుమతులు వచ్చి ఉన్నాయి. ప్రస్తుతం విద్యుత్ శాఖ సర్వే కొనసాగుతోంది. ఎటువంటి రెవెన్యూ సమస్యలు తలెత్తకుండా ఆయా పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించే సర్వే పనులు నిర్వహిస్తున్నారు. త్వరలోనే గిరిజన కొండరెడ్ల రైతాంగానికి పెద్ద ఎత్తున మేలు జరగనుంది. పోడు పట్టా భూములు సస్యశ్యామల భూములుగా కళకళలాడునున్నాయి. భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఐఏఎస్ చూపిస్తున్న చొరవపట్ల గిరిజన రైతాంగం హర్షాతిరేఖలు వ్యక్తం చేస్తున్నారు.





# కళ్ళు కావరమా..అధికార మదమా..

**పోలీస్ ఐతే ఏంటమ్మా.. మేం ఏమన్నా తక్కువా...**

**మీది కాకి అయితే మాది ఖద్దరు..**

**మహిళా ఎస్సై చాతి పై చెయ్యి వేసి.... కటకటాల పాలు...**

**ప్రధాన నిందితుడు రామారావు.. ఏడుగురు అరెస్ట్ ...**

**జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు....**

**క్రైమ్ ఖమ్మం జూన్ 7 ప్రభాతవార్త :**

కళ్ళుకావరమా.. అధికార మదమా... పోలీస్ అయితే ఏంటమ్మా... మీరు కాకి అయితే ...మేము ఖద్దరు... మేంఏమన్నా తక్కువా ... గోటితో పోయేది... గొడ్డలి దాకా తెచ్చు తెచ్చుకున్నారు.. మద్యం మత్తులో మహిళ ఎస్సై పై చెయ్యేసి కటకటాల పాలయ్యారు... ప్రధాన నిందితుడు రాయల రామారావు..విధి నిర్వహణలో ఉన్న ఖమ్మం జిల్లా కల్లూరు మహిళా ఎస్సై డి హరిత పై దురసుగా ప్రవర్తించిన కేసు వివరాలను జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్తు తెలిపారు, ఈ మేరకు శనివారం కేసు పూర్వపరాలను పత్రికలకు విడుదల చేశారు, తల్లాడ గ్రామానికి చెందిన రాయల రామారావు అలియాస్ రాముతో పాటు కొంతమంది యువకులతో కలసిశుక్రవారం సాయంత్రం కల్లూరు పట్టణంలో పోలీసులతో ఘర్షణకు దిగారు, పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ఎస్పి క్రాస్ రోడ్డు వద్ద చౌదరి హోటల్ కలదు, అక్కడ గొడవ చేస్తున్నారని హోటల్ యజమాని మాగంటి బోసు బాబు కల్లూరు పోలీస్ స్టేషన్ కి వెళ్లి లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు, సున్నిత సమస్యను గోడుతో పోయేదాన్ని గొడ్డలి దాక తీసుకురావడంతో ఏకంగా ఎస్సై పైన తిరగబడి చేయి చేసుకున్నారు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్న అక్కసుతో విచారణ నిమిత్తం ఎస్సై హరిత ఘటన జరిగిన ప్రాంతానికి వెళ్ళిన క్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది, రామారావు తన అనుచరులతో కలిసి మరల హోటల్ వద్దకు వెళ్లి సాక్ష్యాలుగా ఉన్న హోటల్ యజమాని సిబ్బందినిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెబితే ఇబ్బందులకు గురి చేస్తామని బెదిరించారు, హోటల్ ముందు కుర్చీ వేసుకుని కూర్చుని న్యూసెన్స్ చేస్తున్నారని సమాచారంతో ఎస్సై తన పోలీస్ సిబ్బందితో కలసిఅదుపు చేయడానికి వెళ్లారు, పోలీసులకు సహకరించాలని సున్నిత సమస్యను పెద్దది చేయవద్దని రామారావు తోపాటు అతనివెంట ఉన్న కొందరిని అక్కడికి నుంచి పంపించి వేశారు, అనంతరం ఎస్సై కేసు విచారణ చేయాలని ఉద్దేశంతో ప్రయత్నిస్తుండగా రామారావు అతనికి సహకరించిన కొందరు డ్యూటీలో ఉన్న మహిళ అధికారుల విధులకు ఆటంకపరిచారు, ఈ నేపథ్యంలో సదరు ఎస్సై పై దాడి చేసి బెదిరింపులకు దిగి ఆమెపై తిరగబడ్డారని విచారణలో వెలుగు చూసింది, ఎస్సై ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ (103/2025 యు 1 ఎస్ 74, 189, 191 (2) 195, 132, (2) 2/2 190 బిఎన్ఎస్, సీ 7(1) సెక్షన్ కింద మరో కేసు నమోదు చేశారు, పోలీసులు విచారణలో మొత్తం 10 మందిపై కేసు నమోదు అయింది, ప్రధాన నిందితుడు రాయల రామారావుతో పాటు ఏడుగురుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు, ఇదిలా ఉండగా రాయల రామారావు మీద, గతంలో తల్లాడ పోలీస్ స్టేషన్ లో కూడా కేసు నమోదు అయిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు తెలియజేశారు,






## దివ్యాంగునికి చేయూతనిచ్చిన నగర మేయర్

**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 7 ప్రభాతవార్త:**

ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణం నందు జిరాక్స్ మిషన్ సెంటర్ ను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ప్రారంభించారు. పట్టణ నిరుపేద నిర్మూలన సంస్థ ద్వారా శీబీబి ఠాగూర్ గ్రూపు చెందిన వి వీరబాబు కు చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు. హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక, డి ఈ శ్రీనివాస్, మెప్మా ఏవో శ్రీకాంత్, ఏఎంసి సుజాత, మందడపు మనోహర్రావు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు విద్యా వ్యాపారులతో కుమ్మక్కైన విద్యాశాఖ అధికారులు

**పర్యవేక్షణ నిల్... కమిషన్లు ఫుల్**

**పిడియస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ**

**ఖమ్మం విద్యా విభాగం, ప్రభాత వార్త:**

విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నూతన అడ్మిషన్ల ప్రక్రియ పరిశీలన చేయాల్సిన విద్యాశాఖ అధికారులు తమకేమీ తెలియనట్లుగా పట్టింపు లేని ధోరణితో మొద్దు నిద్ర పోతున్నారని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పి డి యస్ యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్ అన్నారు.ఖమ్మం పట్టణం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి యస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం తిప్పారపు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ఫ్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను



కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పిడి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ జిల్లా నాయకులు. పుదీనా పృథ్వి, కార్తీక్, యశ్వంత్, సందీప్, చంద్రశేఖర్, వినయ్, సతీష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటపల్లిలో ఖబరస్తాన్ ఆక్రమణ..!!

**- 200 సంవత్సరాల సమాధుల ధ్వంసం**

**- మనోభావాలు దెబ్బతిన్నాయని ముస్లింల నిరసన**

**- చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**కూసుమంచి, జూన్ 7 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఖబరస్తాన్ (ముస్లింల శ్మశాన వాటిక) స్థలాన్ని ఆక్రమించారని శనివారం ముస్లింలు నిరసన తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రార్థన అనంతరం సమాధుల వద్ద నివాళులు అర్పించడానికి వెళ్లగా విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా ముస్లింలు మాట్లాడుతూ గత రెండు వందల సంవత్సరాలుగా చౌటపల్లి, పోచారం గ్రామాలకు చెందిన ముస్లింలు మృతి చెందిన వారిని ఇక్కడే ఖననం చేస్తూ వస్తున్నారని తెలిపారు. ఖబరస్తాన్ పక్కనే ఉన్న భూ యజమాని ఆక్రమించి సమాధులను జేసీబీలతో ధ్వంసం చేసి ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆక్రమించిన స్థలానికి ఫెన్సింగ్ కూడా చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. వెంటనే ఆక్రమణలను తొలగించి స్థలం సరిహద్దులు గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని ముస్లింలు కోరారు. ఆక్రమణలు తొలగించి చర్యలు తీసుకోవాలని సీపీఎం గ్రామ కార్యదర్శి కందాల సుందర్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి విన్నవించునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు మస్తాన్, మహమూద్, మీరా పాషా, ఖాజా పాషా, జాన్ పాషా, అబ్దుల్ ఘని, పాషా, అల్తాఫ్, జాఫర్, రషీద్, జహంగీర్ అలీ, ఖాసీం అలీ, నసీరుద్దీన్, నయీమ్ పాషా, ఖాదర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

**- ఎస్సై కూచిపూడి జగదీష్**

***తిరుమలాయపాలెం, జూన్ 07 (ప్రభాతవార్త):***

తిరుమలాయపాలెం మండలంలోని జింకలగూడెం ముస్లిం సోదరులకు ఎస్సై కూచిపూడి జగదీష్ బక్రీద్ సుభాకాంక్షలు తెలిపారు.త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని వారు పేర్కొన్నారు. శనివారం జింకల గూడెం గ్రామ ప్రజలతో ఆయన మాట్లాడుతూ... దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగ నిరతి స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం,ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావాన్ని అలవరచుకోవాలని కోరారు. అలాగె ముస్లిం సోదరులందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దేవుడి దయతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖ శాంతులతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు



ఎల్లప్పుడూ ఉండాలని, దేశం, రాష్ట్రం లో మత సామరస్యం వెల్లివిరియాలన్నారు.ఈ కార్యక్రమంలో మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్, మసీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ సైదా, మదర్ సాబ్, సయ్యద్ ఇమామ్, షేక్ ఇబ్రహీం, షేక్ జబ్బర్, డీలర్ సయ్యద్ మదార్ ,చందు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆస్పత్రుల్లో మందుల కొరత

**- కార్మికుల ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యాన్ని సహించం**

**- ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 ః**



సింగరేణి వ్యాప్తంగా కంపెనీ ఆస్పత్రుల్లో కార్మికులకు పంపిణీ చేసే బీపీ, షుగర్, గుండె సంబంధిత సమస్యలు, కీళ్లనొప్పుల వంటి ధీర్ఘకాలిక వ్యాధులకు ఇచ్చే మందుల కొరత ఉందని, కార్మికుల ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాధకతలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికులు, రిటైర్డ్ కార్మికులకు పంపిణీ చేసే మందుల కొరత లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సింగరేణి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించమని, ఆస్పత్రుల్లో రెండు నెలలకు సరిపడా మందులు స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న చెవి, ముక్కు, గొంతు సర్జన్, జనరల్ సర్జన్, రేడియాలజిస్ట్, గైనకాలజిస్ట్, పిల్లల వైద్యులతో పాటు 175 టెక్నికల్ స్టాఫ్ ఆప్తమాలజీ, ఎక్సరే టెక్నీషియన్ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మణుగూరు ఏరియా ఆస్పత్రి డీవైసీఎంవో జ్యోతిర్మయిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ పుల్లారావు, ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, నంబూరి శ్రీనివాసరావు, ఆదర్ల సురేందర్, ఫిట్ సెక్రెటరీలు గుంపెనపల్లి శ్రీనివాసరావు, బంగారి రవికుమార్, సాయిప్రకాష్, పద్మావతి, దాట్ల సందీప్, బొక్క శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

**- నమాజ్, ఖుర్బానీతో భక్తి పారవశ్యం**

**- పేదలకు మాంసం పంపిణీ**

**- ఆనందం పంచుకున్న ముస్లింలు**



**కరకగూడెం,ప్రభాతవార్త:**



త్యాగానికి ప్రతీకగా నిలిచే పవిత్ర బక్రీద్ (ఈద్ అల్అధా) పండుగను మండల వ్యాప్తంగా శనివారం ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు.స్థానిక మసీదులకు వెళ్లి ముస్లిం సోదరులు సామూహిక నమాజ్‌లో పాల్గొన్నారు.అల్లాహ్ పట్ల తమకున్న అంకితభావాన్ని, విశ్వాసాన్ని చాటుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.నమాజ్ అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుని,ప్రవక్త ఇబ్రహీం త్యాగానికి గుర్తుగా ఖుర్బానీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే ఖుర్బానీ ద్వారా పొందిన మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి,అందులో ఒక భాగాన్ని తమ కుటుంబం కోసం ఉంచుకొని, మిగిలిన రెండు భాగాలను సమాజంలోని నిరుపేదలకు దానం చేశారు.ఈ దానధర్మాలు పండుగ ప్రాముఖ్యతను మరింతగా చాటి చెప్పాయి.పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడటం ద్వారా ముస్లింలు తాము కూడా ఆనందాన్ని పొందామని వ్యక్తం చేశారు.అంతేకాకుండా ఈ బక్రీద్ వేడుకలు త్యాగం, దాతృత్వం, సమానత్వం, ప్రేమ వంటి విలువలను చాటిచెబుతూ, సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందించాయి.

# స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**- సామాజిక సేవకులు కర్నె బాబూరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 ః**



మణుగూరు ఏరియాలోని సింగరేణి సంస్థ పరిధిలో పలు ఓబీకంపెనీలు, ఎస్ఎంఎస్‌ప్లాంటులలో స్థానిక యువత, సింగరేణి విస్తరణలో భూములు కోల్పోయిన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని సామాజిక సేవకులు కర్నె బాబూరావు డిమాండ్ చేశారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో కొంతమంది రాజకీయ నాయకులు, సూపర్వైజర్లు సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి అమాయక యువకుల వద్ద నుంచి పెద్దమొత్తంలో డబ్బు తీసుకుంటున్నారన్న ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంటులో రాజకీయ నేతలు సూచించిన వారికే ఉద్యోగాలు ఇస్తున్నారని, కాంట్రాక్టర్లు, సూపర్వైజర్ల చేతివాటంతో ఎంతో మంది అమాయక యువత డబ్బు నష్టపోయారన్నారు. ప్రశ్నించినవారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్థానిక జీఎం, ఉన్నతాధికారులు స్పందించి భూనిర్వాసిత యువతకు, సింగరేణి మాజీ ఉద్యోగుల వారసులకు, స్థానిక నిరుద్యోగ యువతకు పనికల్పించాలని, స్థానిక ఎస్ఎంఎస్ ప్లాంటు, ఓబీ కంపెనీల్లో జరుగుతుననన అక్రమాలపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో భూనిర్వాసితులు, స్థానిక యువతతో ప్రజాస్వామిక పద్ధతిలో ఆందోళన చేస్తామని తెలిపారు.

# పోదుమూరు మాదిగలకు ఇందిరమ్మ ఇండ్లలో అన్యాయం

**- గుగ్గిళ్ళ సురేష్ మాదిగ**

**మంగపేట జూన్ 7, ప్రభాతవార్త:**



మంగపేట మండలంలోని దళితులకు ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించలేదని గుగ్గిళ్ల సురేష్ మాదిగ జిల్లా ప్రధానకార్యదర్శి అన్నారు. ములుగు జిల్లా మంగపేట మండలం గోదావరి ముంపు ప్రతమైన పోదుమూరు ఎస్సి మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లు లిస్ట్ లో మాదిగల పేర్లు ఒక్కరివి కూడా లేవు ఏ విదంగా ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ లో ఎందుకు సెలక్ట్ చేయలేదు ప్రతి కులానికి ఏడు లేదా ఎనిమిది మందికి ఇచ్చారు రిజర్వేషన్ కోట ప్రకారం మాదిగ వాళ్లకు కూడా ఎనిమిది ఇండ్లు ఇవ్వాలి కదా ఎందుకు ఇవ్వడం లేదు ఎన్నికలలో మాదిగలు ఓట్లు వేయలేదా మాదిగలు డప్పులు కొట్టడానికి జెండాలు మోయడానికేనా పరిమితం ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు ఇవ్వమని చెపుతుంటే మండలం లో డబ్బులు ఉన్నవారికి పార్టీలో తిరుగుతున్న చుట్టాల వారికీ మాత్రమే వర్తింప చేస్తున్నారు మండల నాయకులు దేనికి ఆశించి ఇలా చేస్తున్నారో తెలియదు కానీ పేదలకు మాత్రం ఇందిరమ్మ ఇండ్లు అందడం లేదు ప్రభుత్వం ఇచ్చే పథకాలు మొదటి ప్రాధాన్యత పేద వారికీ అందలి కానీ ఆలా జరగడం లేదు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లమీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పేద వారిని ఇండ్లు లేని వారిని గుర్తించి ఇవ్వాలి లేకుంటే రాబోయే ఎన్నికలలో ప్రభుత్వనికి తగిన గుణపాఠం చెప్పుతాం 25 గ్రామ పంచాయతీ లలో మాదిగలు 18 గ్రామ పంచాయతీ లలో ఉన్నారు వాటిలో ప్రతి వాడాలో రెండు ఇండ్లు ఇచ్చారు కొన్ని మాదిగ వదలాలి అసలు మాదిగలు లేరు అనే విదంగా ఇండ్లు ఇవ్వలేదు మాదిగలు తలుసుకుంటే ప్రభుత్వలను గద్దె దింపగలరు రాబోయే ఎన్నికలలో మాదిగలను ఓట్లు వేయండి అని ఎలా మొఖం పెట్టుకొని అడగడానికి వస్తారు మాదిగలకు ఇంత అన్యాయం జరిగినక అని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమం లో లంజపెల్లు పున్నారావు మాదిగ లంజపెల్లి సారయ్య మాదిగ ఆదినారాయణ మాదిగ బాబు వెంకటేష్ ఇసంపెల్లి కృష్ణ సంధ్య రాములమ్మ వీరమ్మ వసంత పూస ఎల్లమ్మ తదితరులు పాలుగోన్నారు.




# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 ః**



మణుగూరు ఏరియా సింగరేణి రైల్వే కాంట్రాక్టు కార్మికునిగా పనిచేసి ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన తోగ్గూడెం గ్రామానికి చెందిన కొమ్ము నరసింహారావు(60) కుటుంబసభ్యులకు సింగరేణి రైల్వే కాంట్రాక్టు కార్మికులు రూ.6వేలు శనివారం ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ఆంగోత్ మంగీలాల్, కుంట రవి, గురుమూర్తి, గోవిందుల నాగేశ్వరరావు, గోవింద శ్రీనివాసరావు, గోవింద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ బలోపేతానికి కృషిచేయాలి

**- సీపీఐ రాష్ట్ర కార్యవర సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 ః**



సీపీఐ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి పిలుపునిచ్చారు. మణుగూరులోని పోలీస్ కాలనీలో జరిగిన సీపీఐ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి గ్రామాల్లో ప్రజలకు రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి సంక్షేమ సౌకర్యాలు కల్పించేందుకు సీపీఐ అనేక పోరాటాల ద్వారా కృషి చేసిందన్నారు. మణుగూరు మండల, పట్టణ మహాసభకు పెద్దఎత్తున పార్టీ శ్రేణులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. అనంతరం 9మందితో నూతన గ్రామశాఖ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మాజీ వార్డుసభ్యులు కణితి సత్యనారాయణ, యనమల సుధాకర్, వేల్పుల నరేష్, కోటయ్య, శ్రీదేవి, ఎం.వెంకటేశ్వర్లు, నూతనగ్రామశాఖ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

**పినపాక ప్రభాతవార్త, జూన్ 7:**

త్యాగానికి ప్రతీకగా నిలిచే పవిత్ర బక్రీద్ (ఈద్ అల్అధా) పండుగను శనివారం మండల వ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదులకు వెళ్లి ముస్లిం సోదరులు సామూహిక నమాజ్‌లో పాల్గొన్నారు. అల్లాహ్ పట్ల తమకున్న విశ్వాసాన్ని చాటుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ప్రవక్త ఇబ్రహీం త్యాగానికి గుర్తుగా ఖుర్బానీ కార్యక్రమం నిర్వహించారు. బక్రీద్ వేడుకలు త్యాగం,దాతృత్వం,సమానత్వం,ప్రేమ లాంటి విలువలను చాటిచెబుతూ, సమాజంలో కుల, మతాలకు అతీతంగా ఐకమత్యాన్ని పెంపొందించాయి.

# వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెంటనే అమలు చేయాలి

## - అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాయిని రాజు

**ఇల్లెందు, అర్బన్, జూన్ 7, ప్రభాతవార్త:**




ఇల్లందు మండల కేంద్రంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులతో భారీ ప్రదర్శనను నిర్వహించి భగత్ సింగ్ సెంటర్ వద్ద జరిగిన సభకు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం( ఏ ఐ పి కే ఎం ఎస్) ఇల్లందు మండల అధ్యక్షులు ఇస్లావత్ కోటేష్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు నాయిని రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంచేపట్టినముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ కూలీలందరికీ సంవత్సరానికి 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చి ఆదుకుంటానని ఆరు గ్యారెంటీలో భాగంగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తు న్నప్పటికీ అమలుకు నోచుకో వడంలేదన్నారు. ఈ పథకాన్ని అట్టకెక్కించడానికి ఉపాధి హామీ పనికి వెళ్లే వారికి సంవత్సరానికి 20 రోజులకు వెళ్లి ఉండాలని షరతులు పెట్టడం శోచనీయం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిర్వీర్యం చేసే విధంగా తక్కువ బడ్జెట్ కేటాయిస్తూ కనీస వేతన చట్టాన్ని అనుగుణంగా కూలీ అందివ్వడం లేదు రోజు కూలి 180 నుంచి 230 రూపాయలు కూలి కూడా రావడం లేదు చేసిన కూలి బకాయిలు, కోట్లలో రావాల్సి ఉన్నాయి. ఉపాధి పనిలో కూడా విపరీతమైన అవినీతి దోపిడిని కూలీలు ఎదుర్కొంటున్నారు కష్టం మునుగుతున్నారు గత బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి చేతులు దులుపుకున్నాడు ధనిక రాష్ట్రంగా నెంబర్ వన్ రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో ఆనాటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు వ్యవసాయ కూలీలకు చేసింది శూన్యమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడంలో సరిపోతుంది. కూలీల పట్ల ఏమాత్రం ఆలోచన చేయలేదు తెలంగాణలో 60 లక్షలు దేశవ్యాప్తంగా 14 కోట్ల పైగా వ్యవసాయ కూలీలను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి ఉందని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీ ఎలాంటి షర్తులు లేకుండా వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12,000 వెంటనే అమలు చేయాలి నేటి వరకు ఇవ్వాల్సిన 18000 ప్రతికూలికి అకౌంట్లో వేయాలి గ్రామసభలు ఏర్పాటు చేసి వ్యవసాయ కూలీలను గుర్తించి కూలీ చేసే వారికి ప్రత్యేకంగా ఐడి కార్డులను ఇవ్వాలి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎన్ఆర్ఈజీఎస్ సంవత్సరానికి 12 లక్షల కోట్లు కేటాయించి రోజు కూలి 600 ఇవ్వాలి వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టని అమలు చేయాలి వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అన్ని రకాల జబ్బులకు నాణ్యమైన వైద్యం అందించాలి కూలీలుగా గుర్తించిన వారికి ప్రమాద భీమా జీవిత భీమా పథకాన్ని వర్తింపచేయాలి బీడీ గీత చేనేత కార్మికులకు సంవ త్సరానికి 24 వేల పెన్షన్ గా వ్యవసాయ కూలీలకు కూడా ఇవ్వాలి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ మేరకు బీడీ గీత చేనేత వృద్ధులకు సంవత్సరానికి 48 వేల రూపాయలు ఇస్తానని ప్రకటించాడు వీటితోపాటు కూలీలకు కూడా పెంచాలనీ. ఏఐపీకే ఎంఎస్ డిమాండ్ చేస్తా ఉందనీ వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తనకం సత్యం .అజ్మీర రాంజీ గూగుల్ బద్రు.అజ్మీర పాపన్న భూక్య పాష .మోడం రాంబాబు తేలే లక్ష్మయ్య . గూగుతు వినో వినోద్. కోడి కృష్ణ .బుర్ర లక్ష్మయ్య భూక్య శీను. అజ్మీ అజ్మేరా సీతారాం పి వై ఎల్ మండల కార్యదర్శి శాంతారావు, ధరావత్ దేవా శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఇంధిరమ్మ ఇళ్లలో కాంగ్రెస్ నాయకుల చేతివాటం: బీజేపీ

**మంగపేట జూన్ 7, ప్రభాతవార్త:**



మంగపేట మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మంగపేట మండల కాంగ్రెస్ నాయకులు పేదల వద్ద నుండి వేలాదిగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. శనివారం మంగపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకున్న విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు, మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రావుల జానకిరావు మాట్లాడుతూ ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన లబ్ధిదారుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ నాయకుల చేతివాటం ఇంతా,అంతా అని చెప్పేవిధంగా లేదన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాబోతున్నా ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి అనవసరపు విషయాలను మీడియా ముందు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల మైండ్ డైవర్ట్ చేస్తు ఇచ్చిన హామీలను (పథకాలను) అమలు పరచకుండా తప్పుదారి పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు మొదటి విడతలో హామీ ఇచ్చిన ప్రకారం అర్హులకు వారి అకౌంట్లో డబ్బులు వేసి నాణ్యతా పరంగా ఏ ఒక్క ఇల్లు కట్టించిన దాకాలు ఎక్కడైనా చూపించగలరా కాంగ్రెస్ నాయకులారా ఇది గాక గ్రామాలలో గడిచిన 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని తప్పుబడుతున్న నాయకులారా గ్రామాల అభివృద్ధికై ఎన్ఆర్ఈజీఎస్ కింద గల్లి గల్లి లో సిసి రోడ్లు నిర్మాణం, రోడ్ల పక్కన ఎల్ఈడీలతో కూడిన వీధిలైట్లు పెట్టించడం, సైడ్ డ్రైనేజీలు కట్టించడం, ప్రతి మహిళకు గౌరవం దక్కేలా మరుగుదొడ్లు నిర్మాణం, ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ పంపిణీ, ఉపాధి హామీ పథకం కింద పేదలకు నిత్యము పనులు, పల్లె ప్రకృతి వనాలు, గ్రామ గ్రామాన హరితహారం కింద మొక్కల పెంపకం, సుకన్య సమృద్ధి యోజన పథకం, పీఎం ఎస్బిఐ, పిఎంఏపివై పీఎం జె జె వై గ్రామ పంచాయతీలలో నేరుగా కేంద్రమే నిధులు వేయడం, గ్రామ పంచాయతీలు నిధులు తోటే స్వచ్ఛభారత్ కింద ఇంటింటి చెత్త సేకరణ, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ లలో పారబోయడం, స్మశాన వాటిక కట్టించడం, పల్లె ప్రకృతి వనాలు మొక్కలకు నీళ్లు అందించడం కొరకు బోర్లు వేయడం, సీజన్ వైజ్ గా వచ్చే వ్యాధుల దృష్ట్యా నిత్యము శాని టైజర్ చేయించడం, ఇప్పుడు రాబోయే వర్షాకాలం దృష్ట్యా నిరుపేదలు బాధపడకుండా ఉండడం కోసం ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ, వీటితోపాటు నిత్యము ఏదో ఒక పనిమీద ఉమ్మడి జిల్లా అయినటువంటి వరంగల్ మహానగరంకు వెళ్లడం గతంలో 6 గంటల ప్రయాణం పట్టేది కానీ ఇప్పుడు మూడు గంటలలో ప్రయాణం చేసే విధంగా వరంగల్ నుండి ఏటూర్ నాగారం వరకు నేషనల్ హైవే 163 రహదారిపై ఫోర్ వే సెంట్రల్ లైటింగ్ ఇవన్నీ కూడా కేంద్ర ప్రభుత్వమే ఇచ్చిందని మరిచిపోయి ధమాట్లాడుతున్న నాయకులకు ఇకనైనా కనువిప్పు కలగాలని, ఇంటి దొంగే దొంగా దొంగా అన్నట్టు మాట్లాడడం దురుష్టకరమని మండిపడ్డారు. వీటితోపాటు తెలంగాణ ప్రజలు అహర్నిశలు కష్టపడి పండిస్తున్న రైతు అన్నలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా మద్దతు ధరలను ప్రకటిస్తూ రైతుల కష్టాల్లో నిత్యము వెన్నుదన్నుగా నిలుస్తున్న ప్రభుత్వాన్ని తప్పు పడతారా కొంచమైనా సిగ్గుండాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుల జానకిరావు, జిల్లా కార్యదర్శి పోదెం రవీందర్, మాజీ మండల అధ్యక్షులు యరంగారి వీరన్ కుమార్, సీనియర్ నాయకులు రామిడి సురేష్ పటేల్, మండల ప్రధాన కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య, ఈర్ల మధుసూదన్, ఎలక్ట్రానిక్ మీడియా మండల ఇన్చార్జ్ ఎంబడి నవీన్ కుమార్, మండల యువమోర్చా అధ్యక్షులు మూతి రవి, మండల కార్యదర్శిలు కాసర్ల మల్లారెడ్డి, దిడ్డి రమేష్, ఈర్ల మధుసూదన్, మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## 14న మాలల మహా జాతర..

**ఇల్లందు, జూన్ 7, ప్రభాతవార్త:**



కొత్తగూడెం క్లబ్బులో ఈనెల 14న జరుగు మాలల మహాజాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ పిలుపునిచ్చారు. శనివారం టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో సందర్శించి కరపత్రాలను అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశంపై, భవిష్యత్తులో తీసుకోబోయే నిర్ణయాలపై కార్యచరణ రూపొందించుకునేందుకు జాతరలో పాల్గొనాలన్నారు. ఐక్యమత్యంతోనే మన హక్కులను కాపాడుకునే వీలుందని, అందుకు అనుగుణంగా అందరు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పండగ ప్రసాద్, తమిదల బిక్షం, ప్రభు రాజ్, సుధాకర్, నాగరాజు, జయరాజు తదితరులు ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్న హిందూ ఐక్య వేదిక

**ఇల్లెందు, అర్బన్, జూన్ 7, ప్రభాతవార్త :**



శుక్రవారం అర్ధరాత్రి స్థానిక స్టేషన్ బస్తీ లోని పెంకు ఫ్యాక్టరీ ప్రాంతం నుండి తరలిస్తున్న సుమారు 50 గోవులను హిందూ ఐక్యవేదిక నాయకులు పట్టుకున్నా రు. సమాచారం అందుకున్న ఐక్యవేదిక నాయకులు అక్కడకు వెళ్లి చూసి నిర్ధారించుకుని స్థానిక ఎస్ హెచ్ ఓ బత్తుల సత్యనారా యణ కు సమాచారం ఇవ్వగా వెంటనే ఆ ప్రాంతానికి చేరుకునీగోవులను,తరలించడానికి సిద్ధంగా ఉన్న లారీ నీ పట్టుకుని కేసు నమోదు చేసి ప్నాల్వచ లోని గో శాలకు తరలించడం జరిగింది.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు..

**ఇల్లందు అర్బన్, జూన్ 7, ప్రభాతవార్త:**



బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే కోరం కనకయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నేత దిండిగాల రాజేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఈద్గా వద్ద ముస్లింలు పెద్ద ఎత్తున సామూహిక మత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగ జరుపుకుంటారన్నారు. త్యాగనిరతికి బక్రీద్ పండగ నిదర్శనం అన్నారు. పేద, ధనిక అనే భేదం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా ముస్లిం సోదర సోదరీమణులు అందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ ను జరుపుకుంటారన్నారు. ప్రవక్త మహమ్మద్ ప్రవక్త ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దగా చేస్తున్న కార్పొరేట్ కంపెనీలు...

**- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి**

**వాజేడు ప్రభాతవార్త :**

రైతులను కార్పొరేట్ కంపెనీలు, ప్రభుత్వాలు దగా చేస్తున్నాయని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి ఆరోపించారు. శనివారం జగన్నాధపురం గ్రామంలో జరిగిన రైతు సంఘం మండల రెండవ మహాసభలో తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రాల్లోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తున్నాయని ఏజెన్సీ ప్రాంతాల్లో కార్పొరేట్ బావల జాతి సంస్థలకు సంబంధించిన కంపెనీలు వచ్చి రైతులను మోసం చేస్తుంటే అట్టి కంపెనీలపై చర్యలు తీసుకోకపోగా కంపెనీల పక్షానే మాట్లాడుతున్నారని ఇప్పటివరకు పూర్తి స్థాయిలో మొక్కజొన్న రైతులకు సరైనటువంటి న్యాయం చేయలేదని వరి బాండ్ సాగుచేసిన రైతులకు కూడా నష్టపరిహారం ఇవ్వడంలో విఫలమయ్యారని అట్టి రైతులు జిల్లా కలెక్టర్ ఐటిడిఎ పి ఓ లకు అనేకసార్లు మొరపెట్టుకున్న ఏమాత్రం ప్రయోజనం లేదని అరకొర రైతులకు నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని వారు మాట్లాడుతూ అన్నరు కంపెనీ వ్యవసాయం జరిగే ముందే రైతులు కంపెనీ అధికారుల సమక్షంలో జరగాల్సిన ఒప్పందం జరగకపోవడం వలన ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ప్రభుత్వం అధికారులు చోద్యం చూడడం వల్లే ఇవి పునరావృతం అవుతున్నాయని వారు మాట్లాడుతూ విమర్శించారు




భవిష్యత్తులో అయినా ఇట్లాంటి కంపెనీలు వచ్చినప్పుడు అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని సరైన అగ్రిమెంట్ తోటే వ్యవసాయం జరిగేలా చూడాలని లేనియెడల రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని వారు మాట్లాడుతూ ఉన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతుల నడ్డి విర్చాలని ప్రయత్నం చేస్తుందని సంవత్సర కాలంగా పోరాటం చేసి ప్రభుత్వం వైపు నుంచి హామీ పొందినప్పటికీ వాటి అమలుకు మోడీ ప్రభుత్వం పూనుకోవడం లేదని ఇంకా నల్ల చట్టాల్ని అమలు చేయాలని చూస్తుందని రైతులు మరోసారి ఆందోళన బాట పట్టడం తప్పదని వారు మాట్లాడుతూ ఉన్నారు ఈ కార్యక్రమంలో గౌరారపు చంద్రశేఖర్ గజ్జల సుధాకర్ , చెన్నూరి నాగభూషణం కారం రవీందర్ పీర్ల లక్ష్మయ్య కొవ్వూరి సాయి కృష్ణమూర్తి అశోక్ కుర్సం నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ కుటుంబానికి తోటి జర్నలిస్టుల చేయూత

**- యూనియన్స్‌కి అతీతంగా రూ.35,500 ఆర్థిక సాయం అందజేత**

**ములుగు, జూన్ 7, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రం లో జు6 ఛానల్ లో రిపోర్టర్గా పనిచేస్తున్న ఇంచర్ల గ్రామానికి చెందిన కుంచం రమేష్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా, ములుగు జిల్లా లో వివిధ పత్రికలు, ఛానల్స్ లో పనిచేస్తున్న తోటి జర్నలిస్టులు రమేష్ కుటుంబానికి చేయూత అందించేందుకు యూనియన్స్ కి అతీతంగా ముందుకు వచ్చారు. ఈ మేరకు శనివారం జర్నలిస్టులు రమేష్ స్వగ్రామమైన ఇంచర్ల కి చేరుకొని ముందు గా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆనంతరం జర్నలిస్టులు రమేష్ కుటుంబ సభ్యులకు రూ. 35,500 / ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ రమేష్ కుటుంబానికి ప్రభుత్వ పరం గా, ప్రెస్ అకాడమీ తరుపున ఆదుకునే విదంగా చర్యలు తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారు.



అందుకు కావాల్సిన పత్రాలను సైతం యూనియన్ నాయకులు రమేష్ కుటుంబం నుండి సేకరించారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఎండీ. షఫీ అహ్మద్, బేతి సతీష్ యాదవ్, జంగిలి కోటేశ్వరరావు, దూడబోయిన రాకేష్, గాదం దేవేందర్, పోలోజు రామ్మూర్తి, గుడ్ల రాజు, బైకని నట్రాజ్, మాట్ల సంపత్, ఎనగందుల కొమురయ్య, కోరే అరవింద్, బానోత్ వెంకన్న కునూరు మహేందర్, సంగ రంజిత్, మారుతి రాజు, ఆవుల వెంకన్న, సంజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు

**- మహ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సోదర భావాన్ని పెంపొందించుకోవాలి**

**ములుగు, జూన్ 7, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ ముస్లిం సోదర, సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ హిందూ ముస్లిం అంత కలిసి సోదరభావంతో ఉండేవాళ్ళం అని, కానీ కొన్ని రాజకీయ పార్టీలు వాటి మనుగడ సాగించడం కోసం, రాజకీయ అభివృద్ధి కోసం హిందూ, ముస్లింల మధ్యన గొడవలు పెడుతూ అధికారంలోకి వస్తున్నారని, అందలం ఎక్కుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగంలో అన్ని కులాలు, మతాలు సమానం అని, బిన్నత్వంలో ఏకత్వం మన దేశం అని అన్నారు. మన రాజ్యాంగాన్ని లెక్క చెయ్యని మత తత్వ పార్టీలు



కులాల, మతాల మధ్యన చిచ్చు పెడుతూ మతం పేరుతో మారణ హోమం చేస్తున్నారని అన్నారు. మతం కన్నా మానవత్వం మిన్న అని, బక్రీద్ పండుగ అంటే త్యాగం, భక్తి, విశ్వాసానికి ప్రతీక అని, మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సోదర భావాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ తో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

**- కెవిపిఎస్ ములుగు మండల కార్యదర్శి జన్ను దేవేందర్**

**ములుగు, జూన్ 7, ప్రభాతవార్త :**

భూపాల్ నగర్ గ్రామంలో వర్షాకాలం వస్తే రోడ్లన్నీ బురద మాయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన పరిస్థితులు ఎన్నో ఉన్నాయని కుల వివక్ష పోరాట సమితి ములుగు మండల కార్యదర్శి జిన్ను దేవేందర్ అన్నారు. మళ్లీ ఇప్పుడు వర్షాకాలం రాబోతుందని వెంటనే గ్రామం లో ఉన్న అన్ని అంతర్గత రోడ్లలో బురదమయం కాకుండా చూడాలని గ్రామపంచాయతీ కార్యదర్శి గతంలో పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ నిధుల కొరత వలన రోడ్ల నిర్మాణం జరగలేదని తెలిపారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ నిధిలో నుంచి ఇప్పుడు ఎస్సీ కాలనీ లో ప్రస్తుతం రోడ్డు బురదమయం కాకుండా 50 మీటర్ల వరకు గ్రామ కార్యదర్శి. రోప్సహ సహకారంతో 25 నుండి 30 ట్రిప్పు ల మట్టి రోడ్డు పోపించడం జరిగింది ఇదివరకు గత ఐదు సంవత్సరాల నుండి గ్రామసభలో ఎన్నిసార్లు తీర్మానం పెట్టిన పోయని మట్టిని కెవిపిఎస్ సంఘం పోరాట ఫలితంగా మట్టి రోడ్డు పోయించడం జరిగిందనీ పేర్కొన్నారు. ఈ రోడ్డు నునిగంటి రమాదేవి ఇంటికాడ నుండి 50 మీటర్ల దూరం. నునిగంటి రాజమల్లు ఇంటి వరకు పోయించడం జరిగింది. ఇలాగే గ్రామంలో ఉన్న మిగతా కాలనీలో కూడా రోడ్లు బురదమైన కాకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా పంచాయతీ అధికారులు చొరవ తీసుకోని రోడ్ల నిర్మాణం చేపట్టాలని కెవిపిఎస్ గా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నునిగంటి సదయ్య పాల్గొనడం జరిగింది.




# నిశ్చయతాంబాలాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, జూన్ 7 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మండల కేంద్రం దమ్మపేటలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో జరిగిన నిశ్చయతాంబాలాల వేడుకలో పాల్గొన్నారు. దమ్మపేటకు చెందిన మల్లారెడ్డి ప్రసాద్ శేషకుమారి దంపతుల కుమార్తె సుజ నఆదిత్య పవన్‌ల నిశ్చయతాంబాలాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పేట కాంప్లెక్స్‌లో గ్రామ విద్య రిజిస్ట్రర్ నమోదు

**- బడిబాట కరపత్రం ఆవిష్కరణ**

**అశ్వారావుపేట రూరల్, జూన్ 7 ప్రభాతవార్త:**



బడిబాట కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని వివిధ పాఠశాలల్లో గ్రామవిద్యా రిజిష్టరు నమోదు ప్రక్రియను శనివారం నిర్వహించారు. ప్రతిపాఠశాల పరిధిలో ఇంటింటికి వెళ్లి బడ ఈడు పిల్లలను, బడిబయటి పిల్లలను గుర్తించి వారి వివరాలను నమోదు చేశారు. పిల్లలు ఏ పాఠశాలలో చదువుతున్నారు వంటి వివరాలను నమోదు చేశారు. నమోదు ప్రక్రియను మండల విద్యాధికారి ప్రసాదరావు, కాంప్లెక్సు హెచ్‌ఎం హరిత పరిశీలించారు. చిన్నంశెట్టిబజారు లో నమోదు ప్రక్రియను సందర్శించిన మండల విద్యాధికారి ప్రసాదరావు మాట్లాడుతూ పాఠశాల నిర్వహణకు గ్రామ విద్యా రిజిష్టరు ముఖ్యమైనదని హ్యాబిటేషన్ లోని మొత్తం వివరాలను నమోదు చేయాలని అన్నారు. కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ బడిబయటి పిల్లలను కూడా బడిలో నమోదు చేయించాలని అన్నారు.

**బడిబాట కరపత్రం ఆవిష్కరణ**



అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యయురాలు హరిత బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించారు. 10వతరగతి ఫలితాల వివరాలతోపాటు పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను తెలియచేస్తూ కరపత్రాన్ని ముద్రించారు. కరపత్రాలను ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారంలో తల్లిదండ్రులకు పంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# నిరుపేదల అభివృద్ధి ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం

- త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్

**కారేపల్లి జూన్ 7 ప్రభాతవార్త :**



నిరుపేదల అభివృద్ధి ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం అని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండలంలో భాగ్యనగర్ తండా పోలంపల్లి అ ప్పాయి గూడెం రావోజీ తండా గ్రామాల్లో మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. భాగ్యనగర్ తండా గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రతి పేదవారు సగౌరవంగ బ్రతికే విధంగా, వారికి ఇల్లు నిర్మించి ఇవ్వడం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు



చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తించడమే ప్రజా ప్రభుత్వ ఆశయమన్నారు. అన్ని పథకాలను అమలు చేయడంతో పాటు అన్ని వర్గాల సంక్షేమమే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు అందరూ అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతున్నట్టుగా తెలిపారు. సంక్షేమ పథకాలను సజావుగా కొనసాగుతుంటే ప్రతిపక్ష పార్టీలు కావాలని సమస్యలు సృష్టిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో నిష్పక్షపాతంగానే ఇందిరమ్మ కమిటీలు అర్హులైన వారికే ప్రతిపాదనలు ఇచ్చారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చివరి లబ్ధిదారుల వరకు మంజూరు అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా రుణమాఫీ లాంటి పథకాలను సమర్థవంతంగా నిర్వహిస్తుంటే కావాలనే కొందరు దుష్ప్రచారం చేయడం సౌజన్యమన్నారు. ఒకేసారి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వాన్నిదని రైతులు గమనించాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల కెల్లా సింగరేణి మండలాన్ని అభివృద్ధి బాటలో ముందు బాగానే ఉంచుతానని చెప్పారు, ఇదే సభలో 55 మందికిఇళ్ల లబ్ధిదారులకు, మంజూరు పత్రాలను ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే పరిహారం అందజేయాలి

- గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో కాంగ్రెస్ వైఫల్యం
- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
- నాటిన మొక్కలను సంరక్షించాలి
- పంచాయతీల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి
- బిజెపి రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్,

మండల అధ్యక్షులు జర్పల రామారావు డిమాండ్

**కామేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలకులు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలం అయ్యారని త క్షణమే మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించా లని లేకుంటే ఉద్యమిస్తామని బిజెపి రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్,భాగం రంగారావు,జిల్లా సీనియర్ నాయకులు పోలూరి రామచం ద్రయ్య హెచ్చరించారు.శనివా రం కామేపల్లిలో బిజెపి మండ ల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు జర్పుల రామారా వు అధ్యక్షతన జరిగింది.ఈ స



మావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ దేశంలో పర్యా వరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటా లని దాని సంరక్షించాలని ప్రధా ని మోడీ పిలువు నిచ్చారని తెలిపారు.దాన్ని విజయవం తం చేయాలని కోరారు.రా ష్ట్రంలో గ్రామాల్లో ఎక్కడి సమ స్యలు అక్కడే పేరకపోతున్నా యని గ్రామ పంచాయతీల్లో కనీసం వీధిలైట్లు పెట్టే పరిస్థితి లేకుండా పోయిందని, కొత్త రోడ్ల నిర్మాణం చేయడం లేదని, చేసిన అభివృద్ధి పనులకు ఇ ప్పటివరకు బిల్లులు మంజూ రు కాలేదని వారు ఆరోపించా రు.సీతారామ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతు లకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశా రు.ఈ సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జర్పుల కృష్ణ నాయక్,నాగ రాజు, కోటేశ్వరరావు,వెంకటే ష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో ఘనంగా బక్రీద్ పండుగ

- ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లింలు

**కామేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:**



కామేపల్లిలో ముస్లిం సోదరు లు బక్రీద్ పర్వదినాన్ని శనివా రం ఘనంగా జరుపుకున్నారు. త్యాగానికి ప్రత్యేకగా బక్రీద్ పండుగను సాంప్రదాయ బద్ధం గా అత్యంత భక్తిశ్రద్ధలతో జరు పుకున్నారు. ఈదుల్ అజాను పురస్కరించుకొని మసీదు, ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికి మరొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదే విధంగా మండల పరిధిలోని ఊట్కూరు, పండితాపు రం, ముచ్చర్ల, కొప్టెన్



బంజర, పాత లింగాల, కొత్త లింగాల, నెమలిపురి, మద్దులపల్లి, తాళ్ల గూడెం, గోవింద్రాల బంజర తదితర గ్రామాల్లో కూడా బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది. మత పెద్దలు బక్రీద్ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. ఈ వేడుకలలో ముస్లిం సోదరులు షేక్ ఇబ్రహీం, రహీం,ఖలీల్, జాకీర్, షాకీర్, పాషా, ఖజా, సలీం, జలీల్, మదారు సాహెబ్, దస్తగిరి, ఎండి జావీద్, బాబు, మున్నీర్, పెంటు,బడే సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలి

- కొక్కెరపాటి పుల్లయ్య

**దమ్మపేట, జూన్ 7 ప్రభాతవార్త:**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమౌతున్న నేపథ్యంలో రైతులకు కావల్సిన విత్తనాలు, పురుగుమందులు సబ్సిడీపై అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ దమ్మపేట మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం స్థానిక సుందరయ్య భవన్‌లో పిల్లి నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పుల్లయ్య హాజరై మాట్లాడుతూ రైతాంగానికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన ప్రకారం పెండింగ్ రైతు భరోసా నిధులు వెంటనే రైతులు ఖాతాలో జమ చేయాలని, కేంద్ర ప్రభుత్వం పామాయిల్ టన్ను ధర రూ.21 వేలు చెయాలని, క్రూడ్ పామ్ ఆయిల్ మీద కేంద్ర ప్రభుత్వం తిరుగుతుం పెంచాలని గిట్టుబాటు ధర వచ్చేలాగా కృషిచేసి పామాయిల్ రైతులని కాపాడాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ నిర్ణయం మేరకు రైతులు పండిరచిన పంటలకు సరైన మద్దతు ధర ప్రకటించాలని, పోడు రైతులకు రైతు భరోసా జమ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు, మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ, మండల కమిటీ సభ్యులు కొప్పుల శ్రీనివాసరావు, పెనుబల్లి లక్ష్మణరావు, నాగేశ్వరరావు, తంగెళ్ళమూడి రమేష్, మురహరి రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన తహశీల్దార్

**తల్లాడ, జూన్ 07, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల భూ భారతి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను తహశీల్దార్ వి. సురేష్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆన్‌లైన్ ప్రక్రియ ఎలాంటి తప్పుల్లేకుండా చేయాలని ఆపరేటర్లను కోరారు. తప్పుల్లేకుండా ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. ఏదైనా అనుమానాలుంటే తనతో మాట్లాడి నివృత్తి చేసుకోవాలని కోరారు.

# వరుడిని ఆశీర్వదించిన మట్టా దయానంద్

**తల్లాడ, జూన్ 07, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని నారయ్య బంజర్ గ్రామానికి చెందిన వివాహ వేడుకల్లో నూతన వరుడిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆశీర్వదించారు. సోదరులే వివాహం చేస్తుండగా వరుడిని దయానంద్ తన అనుచరులతో కలిసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, జక్కంపూడి కిషోర్, పోట్రు శరత్, కటికి కిరణ్, పగడాల లచ్చిరెడ్డి, అడపా అనిల్ చౌదరి, సామినేని రామప్పారావు, భుక్యా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### చిట్టెమ్మకు నివాళులు...

మండల పరిధిలోని బిల్లుపాడుకు చెందిన ఇంజం చిట్టెమ్మ మృతిచెందగా ఆమె మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

**తల్లాడ, జూన్ 07, ప్రభాతవార్త :**



తల్లాడ మండలంలో త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ వేడుకలను శనివారం ముస్లిం సోదర సోదరీమణులు ఘనంగా జరుపుకున్నారు. తల్లాడ, మల్లారం, అన్నారుగూడెం, పినపాక, వెంకటాపురం, మిట్టపల్లి, నూతనకల్, బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, కుర్నవల్లి, కలకొడిమ, బస్వాపురం, రంగం బంజర గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్గాలు, మసీదల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి...

**- సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు..**

**- నూతన బిల్డింగును ప్రారంభించిన డైరెక్టర్..**



సత్తుపల్లి జూన్ 7 ప్రభాతవార్త :

అంతరించిపోతున్న అడవులు ప్రభావం మూలంగా వాతావరణ కాలుష్యం పెరుగు తున్న దృష్ట్యా విరివిగా మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలని ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు అధికారులను సూచించారు. జె .వి.ఆర్ ప్రాజెక్టు కార్యాలయం పై నూతనంగా నిర్మించిన బిల్డింగు గదులను, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజుతో కలిసి డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గును మాత్రమే ఉత్పత్తి చేయాలని నియోగదారుల నమ్మకాన్ని కాపాడుకోవాలని అధికారులకు సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి మాత్రమే చేయాలి రక్షణ విషయంలో రాజీ పడవద్దు అని అధికారులను ఉద్యోగులను డైరెక్టర్ కోరారు. జే వి ఆర్ ఓ సి పరిధిలోని ఆవరణలో డైరెక్టర్ వెంకటేశ్వర్లు మొక్కలు నాటారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పకృతిని పర్యావరణాన్ని కాపాడాలని ప్లాస్టిక్ సంచులు వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని ఆయన కోరారు. అనంతరం క్వారీని సందర్శించి అధికారులతో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత రక్షణపై సుదీర్ఘమైన సమీక్ష నిర్వహించి వర్షాకాలంలో ఉత్పత్తికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డైరెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్ వి ఆర్ ప్రహ్లాదు ప్రాజెక్టు ఇంజనీరు జివి రావు సూపర్డెంట్ ఆఫ్ మైన్స్ బి రాజేశ్వరరావు మేనేజర్ కళ్యాణ్ రామ్ సివిల్ ఎస్ ఈ ఏ రవికుమార్ ఏ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ ఎస్ సుధాకర్ ఫిట్ సెక్రటరీ జి నరసింహారావు ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రెటరీ ఎం రామారావు సర్వే అధికారి బి నరేష్ సెక్యూరిటీ అధికారి అభిలాష్ రక్షణ అధికారి గోవింద్ సంక్షేమ అధికారి ఏ దేవదాస్ ఆఫీస్ సిబ్బంది తదితరులు హాజరైయ్యారు.

# విద్యార్థులను ఉన్నత విద్యా వంతులుగా తీర్చి దిద్దండి: ఎంఈఓ



సత్తుపల్లి జూన్ 7 ప్రభాతవార్త:

జయశంకర్ బడి బాటలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సంయుక్తంగా శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖా ధికారి యన్ రాజేశ్వర రావు పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ అనేక ఇతర సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తుందని తలిదండ్రులకు తెలిపారు. ఈ సౌకర్యాలు ఉపయోగించుకుని వారి పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎన్టీఆర్ నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీర్ల సరోజినీ గత నెల మే 31 తో రిటైర్ అయినప్పటికీ గ్రామ సభ, బడి బాట కార్యక్రమంలో పాల్గొంటూ అడ్మిషన్స్ పెంచుతూ ఉపాధ్యాయ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నారని ఎంఈఓ రాజేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, సత్యనారాయణరెడ్డి , పద్మావతి, హరిలాల్ ప్రాథమిక పాఠశాలనుండి సుధాకర రెడ్డి,శేషు, నరసింహా రావు,వెంకటేష్, లక్ష్మీ కాంతమ్మ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైన వేంసూర్ హైస్కూల్ విద్యార్థులు



వేంసూర్,జూన్ 7,ప్రభాతవార్త:

నవంబర్ 2024 లో జరిగిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కు సంబంధించిన పరీక్ష ఫలితాలు ప్రకటించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంసూరు లో ఐదుగురు విద్యార్థులు ఎంపికైయ్యారు అని ప్రధానోపాధ్యాయులు బి.కె.నరసింహారావు తెలియజేశారు.వీరిలో ఎస్కే.సల్మాన్,ఎస్కే.నీహాల్,జి.నాగలక్ష్మి ప్రసన్న, గోకవరపు రిషిత,కుర్నవెల్లి చరణ్య ఉన్నారు.వీరికి సంవత్సరానికి 12వేలు చొప్పున 9వ తరగతి నుండి ఇంటర్ వరకు నాలుగు సంవత్సరాలు 48 వేలు స్కాలర్ షిప్ పొందుతారు.వీరు జాతీయ ఉపకార వేతనానికి ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ హుస్సేన్ బీ,విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# మహిళా ఎస్సైపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి షేక్ రంజాన్ బి**



వేంసూర్, జూన్ 7, ప్రభాతవార్త:

కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఎస్సై పై చేయి చేసుకుని దాడి చేసిన రాయల రాము పై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి షేక్.రంజాన్ బి డిమాండ్ చేశారు.వేంసూర్ లో ఆమె మాట్లాడుతూ మహిళల పట్ల మహిళా అధికారుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,మహిళ అని కూడా చూడకుండా ఎస్సై పై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు.మహిళలు అంటే చులకనగా వ్యవహరించి,ఎస్సై పై దాడి చేసి అనుచితంగా వ్యవహరించి,సమాజానికి రక్షణ కల్పిస్తున్న పోలీసులు పట్లే దుసుగా వ్యవహరించిన వ్యక్తి,సామాన్య మహిళల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తాడో,పోలీసులకే రక్షణ లేకపోతే సామాన్య మహిళల పరిస్థితి ఏమిటి అని ఆందోళన వెలిబుచ్చారు.ఎస్సై పై దాడికి పాల్పడిన రాముని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.

## అందరి వాడికి మేము అండ!

**-మల్లూరు సతీమణిని పరామర్శించిన ఆర్యవైశ్య సంఘం పెద్దలు**

వేంసూర్, జూన్ 7, ప్రభాతవార్త:

సీనియర్ జర్నలిస్టు,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి గత నెల 11 న ప్రమాదవశాత్తూ కిందపడగా ఆమె ఎడమ కాలుకు ఫ్యాక్చర్ అవగా మే 19 న ఖమ్మం నగరంలో శివ ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో వైద్యులు నంబూరు సునీల్ కుమార్ సర్జరీ చేసి ప్లేట్స్ స్ప్రింగ్స్ రాడ్స్ కాలులో అమర్చి శస్త్ర చికిత్స చేసిన విషయం పాఠకులకు విదితమే.అట్టి విషయాన్ని తెలుసుకున్న ఖమ్మం జిల్లా వేంసూరు మండల ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ పసుమర్తి శ్రీనివాసరావు,మాజీ అధ్యక్షులు కొణిజర్ల రాంబాబు,పసుమర్తి సత్తిబాబు లు శనివారం మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో మల్లూరు నివాస గృహంలో మంచానికి పరిమితమైన చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి ను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించి కొంత ఆర్థిక సాయం చేశారు.ఎక్కువ విశ్రాంతి తీసుకోవాలని,ధైర్యంగా ఉండాలని సూచించారు.కుల దైవం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి మాతా కృపతో త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాం అన్నారు.ఎల్లప్పుడూ ఆర్యవైశ్య సమాజం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.




# సత్తుపల్లిలో జి.ఎం నియామకం చేపట్టాలి

**- సత్తుపల్లి నుండి సుమారు 15 మిలియన్ టన్నుల ఉత్పత్తి..**

**- డైరెక్టర్(పా)కు వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ....**

సత్తుపల్లి జూన్ 7 ప్రభాతవార్త :



సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి , జె.వి.ఆర్ డిస్పెన్సరీ లలో పని చేసే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పి.వి.ఎన్ ( సింగరేణి ) కాలనీ మోలిక సదుపాయాలు మెరుగుపరచాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో శనివారం సత్తుపల్లి వచ్చిన (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు కు ఐ.ఎన్.టి.యు.సి నాయకులు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా సత్తుపల్లి నుండి సుమారు పదిహేను మిలియన్ టన్నుల ( 15 ) బొగ్గు ఉత్పత్తి రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం పలు సమస్యల పరిష్కారానికై వెంటనే జి. ఎం ని నియమించి జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రారంభించా లని కోరారు. జే.వి.ఆర్ ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి , కిష్టారం ఓసి ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, సత్తుపల్లి సింగరేణిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 4500 మంది ఉద్యోగుల కుటుంబాలు మరియు భూనిర్వాసితుల కుటుంబాల ఆరోగ్యం విషయమై జే.వి.ఆర్ డిస్పెన్సరీని అన్ని వసతులతో ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలని కోరారు. ఉద్యోగులు నివసించే పి.వి.ఎన్ కాలనీ ప్రారంభించి సుమారు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కమ్యూనిటీ హాల్ , ఓపెన్ జిమ్ , వాకింగ్ ట్రాక్, సూపర్ బజార్ వంటి మోలిక సదుపాయాలు కల్పించాలనీ,కాలనీ నుండి ఉద్యోగులు డ్యూటీ కి వెళ్లే రోడ్డు మార్గం ప్రక్కన స్మశాన వాటిక కు ప్రహారీ గోడ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలనీ కోరారు. పి.వి.ఎన్ కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండటం వలన భద్రతా నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాల నీ,సత్తుపల్లి లో వై జంక్షన్ వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున వై జంక్షన్ నుండి జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ వరకు సెంట్రల్ లైటింగ్ తో కూడిన డబుల్ రోడ్డు వేపించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పై సమస్యలపై సానుకూలంగా స్పందించి స్పందించిన డైరెక్టర్ వెంకటేశ్వర్లు తొందరలో పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు పంపిస్తామని డైరెక్టర్ ( పి అండ్ పి ) హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పర్వదినం

పెనుబల్లి, ప్రభాతవార్త, జూన్ 07:



ముస్లింలు జరుపుకునే మరో పవిత్రమైన పండుగ బక్రీద్ పర్వదినాన్ని శనివారం మండల పరిధిలోని ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. పెద్దల పండుగగా పిలవబడే బక్రీదు పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బీసీ కాలనీ నందు గల మసీదులో శనివారం ఉదయం 7 గంటల నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# సామాజిక సేవలు అందించడానికి ఇదే మంచి అవకాశం

**- ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ వెల్లడి**

నేలకొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్తః





పదవీ విరమణ చేసిన అధికారులు ఎవ్వరికైనా ప్రజలకు సామాజిక సేవలు అందించడానికి ఇదే మంచి సరైన అవకాశమని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ వెల్లడించారు. ఇటీవల పదవీ విరమణ చేసిన ఐపిఎస్ అధికారి ఉదయ్‌కుమార్‌రెడ్డికి స్వగ్రామమైన రామచంద్రాపురం గ్రామం నందు శనివారం గ్రామస్తులు, బంధువులు అభినందన, సన్మాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ అభినందన, సన్మాన కార్యక్రమంకు హాజరైన ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఉదయ్‌కుమార్‌రెడ్డికి శాలువా కప్పి పూలబొకేను అందచేసి ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిధి ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ మాట్లాడుతూ ఐపిఎస్ అధికారిగా ఉదయ్‌కుమార్‌రెడ్డి వివిధ రంగాలలో అనేక సేవలను అందంచారని ఆయన చెప్పారు. ఉదయ్‌కుమార్‌రెడ్డితో తనకు ప్రత్యేక అనుభందం ఉందని ఆయన అన్నారు ప్రభుత్వం అప్పగించిన విధులకు ఉదయ్‌కుమార్‌రెడ్డి పూర్తిగా న్యాయం చేసారని ఆయన చెప్పారు. విధుల నిర్వహణలో ఉదయ్‌కుమార్‌రెడ్డి మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారని ఆయన అభినందించారు. పెద్ద పెద్ద పదవులను ఉదయ్‌కుమార్‌రెడ్డి సమర్ధవంతంగా నిర్వహించారని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైర్ అయిన వాళ్ళకు సమాజం పట్ల మంచి అవగాహన ఉంటుందని ఆయన చెప్పారు. ఈ అభినందన, సన్మాన కార్యక్రమంలో రామచంద్రాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి

**-మాజీ సర్పంచ్, ఇందిరమ్మ ఇళ్ళ కమిటి సభ్యుడు వంగవీటి**

నేలకొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్తః



ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను లబ్దిదారులు వేగవంతంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్, ఇందిరమ్మ ఇళ్ళ కమిటి సభ్యుడు వంగవీటి నాగేశ్వరరావు వెల్లడించారు. నేలకొండపల్లి గ్రామంకు ఇందిరమ్మ ఇళ్ళు 68 మంజూర్ కాగా, అందులో 40మంది లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలు అందచేసి శనివారం ఇళ్ళ నిర్మాణ పనులకు కాంగ్రేస్ నాయకులు శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, నేలకొండపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, మండల కాంగ్రేస్ నాయకులు లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల సత్యనారాయణ, కుక్కల హనుమంతరావు, జెర్రిపోతుల అంజనీ, వాక శ్రీనాద్, సురేష్, కైలాసపు వెంకటేశ్వర్లు, అయితనబోయిన శ్రీనివాసరావు, అనంతు సత్యనారాయణ, కాశబోయిన మల్లయ్య, నాగరాజు, సామాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయండి

నేలకొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్తః



ఈ నెల 9వ తేదీన రఘునాధపాలెంలో గౌడ కమ్యూనిటిహాలు శంఖుస్థాపనను పురస్కరించుకుని జరుగనున్న గౌడ ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయాలని జిల్లా గోపా అధ్యక్షుడు బొల్లికొండ శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంను విజయవదంతం చేయాలని కోరుతూ శనివారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఆయన పర్యటించారు. అలాగే, నేలకొండపల్లిలో ఆత్మీయ సమ్మేళనంకు సంభందించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొల్లికొండ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కమ్యూనిటీ హాలు శంఖుస్థాపన కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు హాజరౌతున్నారని ఆయన చెప్పారు. ఈ ఆత్మీయ సమ్మేళనంకు అధిక సంఖ్యలో గౌడ కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోపా కార్యదర్శి బొలగాని శ్రీనివాసఖగౌడ్, నాయకులు బిక్షాల తిరుమలరావు, అనంత కోటేశ్వరరావు, గౌడ సంఘం జిల్లా, మండల నాయకులు కాసాని నాగేశ్వరరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, బోయినపల్లి శ్రీనివాస్, అనంతు సత్యనారాయణ, జెర్రిపోతుల నాగమురళీకృష్ణ, బండి పుష్పలత, గుండు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి

**- బచ్చోడు ప్రధానోపాధ్యాయులు బండి రామారావు**

**- బచ్చోడు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుల**

**బడిబాట కార్యక్రమం**

తిరుమలాయపాలెం, జూన్ 07(ప్రభాతవార్త):




తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు బండి రామారావు అన్నారు. అనంతరం వారు ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికీ తిరిగి, 5 సంవత్సరాలు పైబడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థి నూతనంగా అడ్మిషన్ ఇచ్చారు. అనంతరం బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జయశంకర్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాల లలో మౌలిక వసతులు, సువిశాలమైన తరగతి గదులు, పౌష్టిక మధ్యాహ్న భోజనం, రెండు జతల యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్, ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.వసంతరావు, ఆర్.ప్రసాద్, నారాయణ రావు, ఉపాధ్యాయురాలు బి.శ్రీలత, ఎం.నవీన, అంగన్వాడి టీచర్స్ సుజాత,లింగమ్మ పాల్గొన్నారు.




# ఘనంగా నేలకొండపల్లిలో బక్రీద్ వేడుకలు

నేలకొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్తః



నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం ముస్లీమ్ సోదరులు బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి, బోదులబండ, కొరట్లగూడెం, చెరువుమాధారం తదితర గ్రామాలలోని ఈద్గాల వద్ద ముస్లీమ్ సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. పరస్పర ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం, స్నేహితులను, బందువులను తమ ఇంటికి ఆహ్వానించి సేమియా పాయసంలను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి జమా మసీదు కమిటి అధ్యక్షుడు ఎండి మహబూబ్‌అలీ, కార్యదర్శి ఎస్‌కే.సుభాన్‌మియా, కోశాధికారి పటాన్‌షాషా, ముస్లీమ్ సోదరులు ఎస్‌కే.ముస్తఫా, ఎస్‌కే.ఇస్మాయిల్, ఎండి షాకీర్, సత్తార్, రసూల్, అబ్దుల్, అక్బర్, ఎండి.వాజిద్, జమాల్, ఎస్‌కే.షరీఫుద్దీన్, రఫీ, ఎస్‌కే.యాకూబ్‌పాషా, ఎస్‌కే.రహీమ్, ఎస్‌కే.జహీర్, ఎస్‌కే.ఇమామ్, ఖాజా, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగంగమ్మతల్లి ప్రతిష్టా మహోత్సవంలో పూజలు చేసిన మల్లయ్యయాదవ్

నేలకొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్తః



ఈ నెల 8వ తేదీన జరుగనున్న గువ్వలగూడెం గ్రామం వద్ద గల శ్రీగంగమ్మతల్లి దేవాలయం పునర్ నిర్మాణం, విగ్రహం ప్రతిష్టా మహోత్సవంను పురస్కరించుకుని శనివారం జరిగిన ప్రతిష్టామహోత్సవంలో కోదాడ మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మల్లయ్యయాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వీరబాబుయాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

కూసుమంచి, జూన్ 7 (ప్రభాతవార్త) :



కూసుమంచి మండలంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సందడి చేశారు. శనివారం మండలంలోని పలు గ్రామాలలో కార్యకర్తల, నాయకుల ఇండ్లలో వివాహ కార్యక్రమాలకు హాజరై బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా మండలంలోని నరసింహులగూడెం గ్రామం జక్కుల లింగయ్య కుమారుడు వేణు, రమ్యాలను, బోడియ తండ భూక్య హుస్సేన్ ఉషా కుమార్తె రాఘవి, మోతీలాల్, చింతల్ తండా బానోతు సోమ్లా భద్రమ్మ కుమారుడు మల్సూర్ ప్రియా లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మాజీ సర్పంచ్ బానోత్ కిషన్ నాయక్, జక్కుల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు మల్లేడి వెంకన్న, బీసీ సెల్ అధ్యక్షులు నూకల మల్లయ్య, దాసరి వెంకన్న, సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్డ్యా బాలకృష్ణ, బులికొండ వెంకన్న, మాజీ ఎంపీటీసీ బజ్జూరి రామిరెడ్డి, హరి, పాపిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భూక్యా రవి, శీలం శంకర్, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రకటనల్లోనే ఎదురు కాల్పులు**
**మూడురోజుల క్రితమే పట్టుబడ్డ మావో నేతలు?**
**ముందే ప్రకటించిన పౌర హక్కుల సంఘాల నేతలు**
**రోజువారీ చావు లెక్కలపై అనుమానాలు**
**అగ్రనేతల మరణాల వెనుక ఆంతర్యమిదేనా?**
**దిలీప్,సీటు,రామన్న,మున్నా,సునీల్, సునీతలను కోర్టులో హాజరు పరచాలి**
**పౌరహక్కుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్**

# ఏకపక్షంగా ఏరివేత..?

**చర్ల ,జూన్ 7,(ప్రభాతవార్త):**

సరిహద్దుల్లో చంపుడు పందెం కొనసాగుతూనే ఉంది. మావోల ఏరివేతే లక్ష్యంగా అడవులను జల్లెడ పడుతున్న కేంద్ర బలగాలు ప్రతిరోజూ మావోల చావు లెక్కలు చెబుతూనే ఉన్నాయి. గతంలో లాగా ఎదురు కాల్పుల ఘటనలు కాకుండా యుద్ధం ఏకపక్షంగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రక్షణ దళాలకు పెద్దగా ప్రాణ నష్టం లేకుండా మూడంచెల భద్రత నడుమ ఉండే మావోయిస్టు అగ్రనేతలు ఎన్కౌంటరులో ఎలా మృతి చెందుతున్నారన్న ప్రశ్నలు జవాబు లేనివే అవుతున్నాయి. నేషనల్ పార్క్ ఏరియాలో మూడురోజుల క్రితం పట్టుబడ్డ అగ్రనేతలను ఒకొక్కరిగా హతమారుస్తున్నారన్న పౌర హక్కుల సంఘాల ఆరోపణలకు బలాన్ని చేకూరుస్తున్నాయి...

నక్సల్స్ రహిత భారత్ ను చూస్తారని దేశంలో వారి ఉనికి లేకుండా చేస్తామని 2026 మార్చి 31లోపు అంతం తప్పదని ఆయుధాలు వీడి స్వచ్ఛంగా లొంగిపోవాలని మావోయిస్టులతో ఎటువంటి చర్చలకు అస్కారం ఉండదని లేదంటే మరణం తప్పదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి హోంశాఖ మంత్రి విజయ్ శర్మలు పత్రికా ముఖంగా పలుమార్లు హెచ్చరికలు చేసారు.వారి హెచ్చరికలకు అణుగుణంగానే గడిచిన ఏడాదిన్న కాలంలో అనేక ఎన్ కౌంటర్లు చోటుచేసుకున్నాయి.మావోలకు పట్టున్న నారాయణ పూర్ కాంకేర్ దంతెవాడ బీజాపూర్ సుక్మా జిల్లాలోని అబూజ్ మఢ్ మాడ్ ఏరియా నేషనల్ పార్క్ ఏరియాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకొని విశృత సెర్చ్ ఆపరేషన్ చేపడుతుంది.ఈ క్రమంలో అనేక ఎన్ కౌంటర్లు జరిగాయి.ఇప్పటి వరకు వరుసగా జరిగిన ఎన్ కౌంటర్లలో 500 మంది వరకు మృత్యువాత పడగా 1000 మంది వరకు స్వచ్ఛంగా లొంగిపోగా 900 మంది వరకు అదుపులోకి తీసుకున్నట్లు అధికారిక గణాంకా లు చెప్తున్నాయి..దండకారణ్యంలో పట్టుకోల్పోతున్నాం అనుకున్న మావోలు మూడు దఫాలుగా చర్చల ప్రతిపాదనలు పెట్టారు..మావోల ప్రతిపాదనలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ససేమిరా అన్నాయి.ఆయుధాలు వీడి లొంగిపోతే శరణం..లేదంటే మరణం తప్పదని ఘాటైన హెచ్చరికలు చేసింది..దీనికి మావోల నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో ఇక మరణమే..శరణం అన్న విధంగా వేట కొనసాగిస్తుంది..

**-టార్గెట్ అగ్రనేతలు**

మావోయిస్టు అగ్ర నాయకత్వం పై కేంద్ర హోంశాఖ ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలుస్తుంది.ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉన్న కేంద్ర కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులను టార్గెట్ చేస్తు సెర్చ్ ఆపరేషన్ చేపట్టినట్లు తాజా పరిస్థితులను బట్టి తెలుస్తుంది.గడిచిన ఐదు నెలల కాలంలో కేంద్ర కమిటీ సభ్యులు నలుగులు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు ముగ్గరు రాష్ట్ర కమిటీ సభ్యలకు ఎన్ కౌంటర్ చెయ్యడం తీవ్ర సంచలనం కలిగించింది.ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉన్న నాయకత్వాన్ని నిర్వర్య పరిస్తే క్రిందిస్థాయి కేడర్ నిస్తేజం అలుముకొని ఉద్యమం నీరుగారే పరిస్థితులు తలెత్తవచ్చనే అలోచన..వీలైతే లొంగుబాటు లేదంటే మరణం తప్పదన్న గట్టి సంకేతాలను తీసుకెళ్తుంది.ఇప్పటికే బస్తర్ ఏరియాని మావోయిస్టు రహిత ప్రాంతంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.మడ్ ఏరియా కర్రిగుట్టలు ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్న బలగాలు ప్రస్తుతం ఇద్రావతి ఏరియాలోని నేషనల్ పార్క్ ప్రాంతంపై కన్నేసింది.మావోయిస్టు కేంద్ర కమిటి సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు ఆ ప్రాంతంలో తలదాచుకున్నారన్న పక్కా సమాచారంతో గడిచిన నాలుగురోజులుగా విశృత సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది.ఈ క్రమంలో గురు శుక్రవారాల్లో వరుసగా మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు టెండ్ లక్ష్మి నరసిహాచలం ఆలియాస్ సుధాకర్ ( గౌతమ్ ) తెలంగాణా రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు ఆడెల్ల ఆలియాస్ భాస్కర్ లు మృతిచెందారు.తాజా శనివారం జరిగిన కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు చత్తీస్‌గఢ్ పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. వీరందరినీ గుర్తించాల్సి ఉందన్నారు.

**-నేషనల్ పార్క్ ఏరియాలో పట్టుబడ్డ అగ్రనేతలు**

నేషనల్ పార్క్ ఏరియాలో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టామని ఈ క్రమంలో మావోయిస్టు అగ్రనేతలు ఎన్ కౌంటర్ లో చనిపోయారని మరికొంత మంది అగ్రనేతలు ఆ ప్రాంతంలో ఉన్నారని వారి కోసమే సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని బస్తర్ రేంజ్ డిఐజి సుందర్ రాజ్ తెలిపారు.మూడురోజుల్లో ఇద్దరు అగ్రనేతలతోపాటు మరో ఐదుగురు మృతిచెందారని మృతిచెందిన వారిని గుర్తుపట్టాల్సి ఉందని సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు.కానీ నేషనల్ పార్క్ ఏరియాలో ఓ గ్రామంలో ఉన్న మావోయిస్టు అగ్రనేతలతో పాటు మరో పది మందిని భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయని అందులో ఇప్పటికే ఇద్దరిని హతమర్చారని మిగిలిన వారిని సైతం హతమర్చే అవకాశం ఉందని వారిని వెంటనే కోర్టులో హాజరు పరచాలని పౌరహక్కుల సంఘాల నేతలు శుక్రవారం డిమాండ్ చేసాయి..

**-అగ్రనేతల వరస మరణాల వెనుక ఆంతర్యం ఏమిటి..?**

నేషనల్ పార్క్ ఏరియాలో జరిగిన ఎన్ కౌంటర్ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ మృతిచెందటం తీవ్ర చర్చయనీంశం అయ్యింది.కేంద్ర కమిటీ సభ్యుడికి మూడంచెల భద్రత ఉంటుందని తెలిసింది.భద్రతా వలయంలో ఉన్న సెక్యూరిటీ గార్డు ( దళ సభ్యులు ) ఎవరూ చనిపోకుండా సుధాకర్ చనిపోవడం పలు అనుమానాలు రేకెత్తించాయి.మరుసటి రోజు రాష్ట్ర కమిటీ సభ్యులు భాస్కర్ తాజాగా మరో ఐదుగురు మృతిచెండటంపై నేషనల్ పార్క్ ఏరియాలో ఏం జరిగి ఉంటుందా అని విప్లవ సానుభూతి పరులు ఆలోచనలో పడ్డట్లు తెలుస్తుంది. పౌరహక్కుల సంఘాలు అరోపిస్తున్నట్లు అందరినీ ఒకేసారి పట్టుకొని ఒక్కొక్కరిని హతమర్చి ఎన్ కౌంటర్ లో చనిపొయినట్లు చూపిస్తున్నారా అనే సందేహాలు వ్యక్తంచేస్తున్నారు పౌర సంఘాల నాయకులు.

**పోలీసుల అదుపులో ఉన్నవారిని కోర్టులో హాజరుపరచాలి**

పౌరహక్కుల సంఘాల నాయకులుచత్తీస్‌గఢ్ పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్టు నాయకులు బండి ప్రకాష్ నేషనల్ పార్క్ ఏరియా కమిటీ కార్యదర్శి దిలీప్ మద్దేడు ఏరియా కార్యదర్శి సిటు డిసి మెంబర్ రామన్న మున్న సునీత మహేష్ తోపాటు పది మందిని నేషనల్ పార్క్ ఏరియాలో ఓ గ్రామంలో ఉంటే వారిని భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయని వారిని వెంటనే కోర్టులో హాజరు పరచాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణ రావు డిమాండ్ చేసారు.ఇప్పటికే కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్ అను పట్టుకొని ఎన్ కౌంటర్ చేసారని మిగిలిన వారిని ఎన్ కౌంటర్ చెయ్యకుండా కోర్టులో హాజరు పరచాలని అన్నారు.ప్రాణాలతో దొరికిన వారిని ఎన్ కౌంటర్ చెయ్యడం రాజ్యాంగ విరుద్దం చట్ట విరుద్ధమన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న ప్రజా సంఘాలు మేధావులు ప్రతిపక్ష పార్టీలు ఖండించాలని అన్నారు.అయితే పౌరహక్కుల సంఘాలు అరోపిస్తున్నట్లు మావోయిస్టు నేతలు పట్టుపడ్డారా..? పట్టుబడ్డ వాళ్లను వరుసగా ఎన్ కౌంటర్ చేస్తున్నారా..ఈ క్రమంలో వరుస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయా..? పోలీసులు చేస్తున్న ఎన్ కౌంటర్లలో నిజమైనవేనా..పౌరహక్కుల సంఘాల ఆరోపనలలో నిజమెంత నేషనల్ పార్క్ ఏరియాలో ఏం జరుగుతుంది అన్న అలోచన సామాన్య ప్రజానికంలో సవాలక్ష ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి...

# భద్రాచలంలో యువకుడు దారుణహత్య

**-భగ్గుమన్న పాత కక్ష్యలు**
**-పేగులు బయటకు వచ్చేలా కిరాతకంగా పొడిచి చంపిన వైనం**
**-ఉలిక్కిపడ్డ భద్రాద్రి ప్రజానీకం**
**-అడ్డు వచ్చిన అన్నను విచక్షణారహితంగా దాడి చేసిన దారుణం**
**-పరారీలో 16 మంది నిందితులు**
**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**


మృతుని ఫైల్‌ఫోటో

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి దారుణం చోటుచేసుకుంది. పలు మనస్పర్ధల కారణంగా కక్ష్యలు పెంచుకుని, గాలివాన చిలికి చిలికి పెను తుఫానుగా మారిన చందంగా పాతకక్ష్యలు భగ్గుమని నిండు ప్రాణాన్ని బలితీసుకున్న ఘటన శనివారం పట్టణంలో కలకలం రేపింది. కొందరు వ్యక్తులు ఒక యువకుడిని తన ఇంటి వద్దనే అర్ధరాత్రి సమయంలో కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి పొట్టలోని పేగులు బయటకు వచ్చేలా పొడిచి చంపిన ఘటన వెలుగు చూసింది. దాడి చేసిన సుమారు 16 మంది నిందితులు పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దాడికి గల కారణాలను కూపీ లాగే పనిలో నిమగ్నమయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. వివరాలలోకి వెళితే ...

పట్టణంలోని అల్లూరి సీతారామరాజు (ఏఎస్ఆర్) కాలనీకు చెందిన కణితి సతీష్(25) అనే యువకుడిపై జగదీష్‌కాలనీకు చెందిన మరొక వ్యక్తి పాత కక్ష్యలను మనస్సులో పెట్టుకుని అతని స్నేహితులతో కలిసి గొడవ పడ్డారు. గొడవ అనంతరం ఇంటికి చేరుకున్న సతీష్‌పై సుమారుగా 11.30 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా దాదాపు 16 మంది వ్యక్తులు వచ్చి విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. అడ్డు వచ్చిన సతీష్ సోదరుడు రమణను సైతం చితకబాధారు. సోదరుడి భార్య సౌజన్య అరుపులతో ఒక్కసారిగా ఉలికిపడిన స్థానికులు లేచి చూసే సరికి రక్తపు మడుగులో సతీష్ ఉన్నాడని, చనిపోయాడని నిర్ధారించుకుని దాడికి పాల్పడిన వ్యక్తులు అక్కడి నుంచి వెళ్ళిపోయారని తెలియజేశారు. అడ్డు వచ్చిన సతీష్ సోదరుడిని సైతం రోకలిబండతో చితక బాధారని పేర్కొన్నారు. దాడికి పాల్పడ్డ వ్యక్తులలో తమ పక్క కాలనీ అయిన జగదీష్‌కాలనీకు చెందిన వ్యక్తిని గుర్తు పట్టినట్లుగా తెలిపారు. సదరు వ్యక్తితో సతీష్ తరుచూ గొడవ పడే వాడని, ఈ గొడవల వ్యవహారం సుమారు సంవత్సరన్నర నుంచి నడుస్తుందని, ఈ దాడికి కూడా కారణం అదే అవి ఉంటుందని తెలియజశారు. వెంటనే క్షతగాత్రుడైన సతీష్‌ను ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారని బదులిచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. దాడికి సంబంధించిన వివరాలను ఆరా తీశారు. దాడికి మొత్తం 16మంది పాల్పడ్డట్లుగా నిర్ధారించుకున్నారు. మృతుడు సతీష్ సోదరుడు అయిన రమణ భార్య సౌజన్య ఫిర్యాదు మేరకు సీఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు.



**-నిందితులను వదిలిపెట్టేది లేదు ... సీఐ నాగరాజు**

ఇటువంటి దురాఘతానికి పాల్పడిన నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని సీఐ నాగరాజు హెచ్చరించారు. శాంతిభద్రతల విషయంలో ఎటువంటి ఒత్తిళ్ళకు, ప్రలోభాలను రాజీపడేది లేదని తేల్చిచెప్పారు. హత్యకు పాల్పడిన సుమారు 16 మందిని అతిత్వరలోనే అదుపులోకి తీసుకుంటామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# భద్రాచలంలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ ...!

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



శనివారం బక్రీద్ పర్వ దినాన్ని పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలోని ఏఎంసి కాలనీ ఈద్గాలో వేలాది మంది ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ...సహనం, త్యాగానికి ప్రతీకగా నిలిచేది బక్రీద్ పండుగ అని వ్యాఖ్యానించారు. భారతదేశ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, మతసామరస్యాన్ని కలిగి ఉండాలని ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. పహల్గాం ఘటన నిరసిస్తూ భద్రాచలంలో ముస్లింలు ప్రదర్శించిన ఐక్యతను గుర్తు చేశారు. భారతదేశం లౌకిక దేశమని పేర్కొన్నారు. అనంతరం భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు, ఎస్సై రామకృష్ణ, సంతోష్‌లు, ట్రాఫిక్ ఎస్సై తిరుపతిరావులు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా, షఫీ, అజీమ్, సలీం, అక్బర్, సర్ఫరాజ్, అలీం ఖాన్, ఆలీ పాషా, మస్తాన్, అక్బర్, రహీం,ముజమిల్,సలీం, కరీముల్లా,పాష, అసద్ తదితరులు పాల్గొన్నారు

